


# శివసూర్య


SHIVA SURYA TELUGU DAILY
RNI APTEL : 2023/88704
తెలుగు దిన పత్రిక








కర్నూలు సంపుటి : 03, సంచిక : 295 చీఫ్ ఎడిటర్.. పేజీలు : 08, వెల రూ. 2రూ/ మంగళవారం -30 - జూన్ - 2026
Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,




## 1 నుంచి 5 వరకు జిల్లాల్లో సీఎం పర్యటన

హీరో మోటో కార్ప్, రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులకు ప్రారంభోత్సవాలు

- ఒకటో తేదీన నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలంలో 'పేదల సేవలో' కార్యక్రమం
- 2న ఉదయం తిరుపతి జిల్లా రైల్వేకోడూరులో వీబీ జీ రామ్‌జీ ప్రారంభ కార్యక్రమం
- 3న ఉదయం కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం సున్నపురాళ్లపల్లెలో రాయలసీమ ఉక్కు కర్మాగారం పనులు ప్రారంభం

## ఏపీ డిజిటల్ భవిష్యత్తుపై

# చంద్రబాబు ఫోకస్..

### చర్చలు ఫలప్రదంగా సాగాయన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

చంద్రబాబుతో భారతీ ఎంటర్‌ప్రైజెస్ చైర్మన్ సునీల్ మిట్టల్ భేటీ

రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాలపై కీలక చర్చలు

డేటా సెంటర్లు, కనెక్టివిటీ, అండర్ సీ కేబుల్‌పై ప్రధానంగా దృష్టి



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక సమావేశం నిర్వహించారు. ప్రముఖ టెలికాం దిగ్గజం భారతీ ఎంటర్‌ప్రైజెస్ వ్యవస్థాపక చైర్మన్ సునీల్ భారతీ మిట్టల్‌తో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన కనెక్టివిటీని అందించడం, డిజిటల్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ చర్చలు సాగాయి. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సునీల్ మిట్టల్‌తో జరిగిన చర్చలు అత్యంత ఫలప్రదంగా సాగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. "ఆంధ్రప్రదేశ్ డిజిటల్ మౌలిక సదుపాయాల బలోపేతం, పౌరులకు మెరుగైన కనెక్టివిటీని అందించడంపై నిర్మాణాత్మక చర్చలు జరిగాయి" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. మరోవైపు, విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్న గూగుల్ ఏఐ డేటా సెంటర్ ప్రాజెక్టులో భారతీ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన ఎయిర్‌టెల్ నెక్స్‌ట్రా ఇప్పటికే భాగస్వామిగా ఉంది. భారీ పెట్టుబడులతో, స్వచ్ఛ ఇంధనంతో నడిచేలా రూపొందిస్తున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి 2026 ఏప్రిల్‌లో శంకుస్థాపన చేసేలా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఈ ప్రాజెక్టును 2028 సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇదివరకే భాగస్వామ్య సంస్థలను కోరారు.

## ఏవీసీ మెన్స్ కప్‌లో చారిత్రక విజయం.. తొలిసారిగా పతకం సాధించిన భారత్

ఏవీసీ మెన్స్ వాలీబాల్ కప్‌లో భారత్‌కు చారిత్రక కాంస్యం



2లో

- కాంస్య పతక పోరులో బహ్రెయిన్‌పై 3-1 తేడాతో గెలుపు
- ఈ టోర్నీలో భారత్‌కు ఇదే తొలి పతకం



2లో

## కేంద్ర మంత్రిమండలిలో మార్పులు?

వర్షాకాల సమావేశాల్లోపే పునర్ వ్యవస్థీకరణ!

గవర్నర్లుగా కొందరికి.. పార్టీలో ఇంకొందరికి అవకాశం

భాజపా గూటికి చేరినవారికీ పదవులు

స్పీకర్ నిర్ణయం కీలకం

### మూడు రాష్ట్రాలకు అగ్రతాంబూలం!

ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్‌ల నుంచి పలువురికి ఈసారి మోదీ బృందంలో మంత్రులుగా అవకాశం రావచ్చని సమాచారం. ఈ మూడు రాష్ట్రాల్లో వచ్చే ఏడాది శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి.

# మా పాలన, బీఆర్ఎస్ పాలన, దేశంలో బీజేపీ పాలనపై చర్చిద్దాం

### బీఆర్ఎస్, బీజేపీలకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

- ★ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే కడుపు మంట ఎందుకు?
- ★ ప్రజలకు ఎవరేం చేశారో తేల్చుకుందాం
- ★ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహిద్దాం
- ★ మేం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంటే తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- ★ ఎన్ని నాటకాలు వేసినా ప్రజలు నమ్మరు.. 2034 వరకు అధికారంలో ఉంటాం..



హైదరాబాద్: : 'రూ.16 వేల కోట్లు పెట్టి పేదలకు సన్న బియ్యం ఇస్తున్నాం. ఫామ్ హౌస్‌లో ఉండే కేసీఆర్ ఏం తింటున్నారో, తండాలో ఉండే గిరిజన బిడ్డలు కూడా ఆ సన్న బియ్యమే తింటున్నారు. బీఆర్ఎస్ నేతలకు దౌటు ఉంటే తండాలు, గూడేలకు వెళ్లి సన్న బియ్యం తింటున్నారో? లేదో? మిగతా 2 లో



2లో

## 30న మత్తేపల్లిలో రైతు ఆశీర్వాద సభ

- వర్షం వచ్చినా సభ రెట్టింపు ఉత్సాహంతో జరుగుతుంది
- రెండున్నరేళ్లలో చేపట్టిన పనులను రైతులకు వివరిస్తాం
- బీఆర్ఎస్ నేతలు పొర్లుదండాలు పెట్టినా ప్రజలు క్షమించరు
- బీఆర్ఎస్ హయాంలో అసంపూర్తిగా వదిలేసిన సాగునీటి ప్రాజెక్టులను కూడా పూర్తి చేస్తున్నాం
- సీఎం సభా ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మంత్రి పొంగులేటి



2లో

## కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాసిన సీఎం చంద్రబాబు

- తోతాపురి మామిడి రైతులను ఆదుకోవాలని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ
- అంతర్జాతీయ మార్కెట్ సమస్యలతో నిలిచిపోయిన మామిడి గుజ్జు ఎగుమతులు
- భారీగా పడిపోయిన తోతాపురి ధరలు.. తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- మామిడి కొనుగోలుకు రూ. 281 కోట్లు కేటాయించాలని కేంద్రానికి వినతి

రైతుల కోసం ప్రత్యేక ధరల వ్యత్యాస చెల్లింపు పథకం అమలు చేయాలని విజ్ఞప్తి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో తోతాపురి మామిడి రైతులు

## సౌదీలో ఘోర ప్రమాదం.. హెలికాప్టర్ కుప్పకూలి 14 మంది దుర్మరణం

సౌదీ అరేబియాలో కుప్పకూలిన అరామ్కో హెలికాప్టర్



2లో

- ప్రమాదంలో 14 మంది సౌదీ పౌరులు మృతి
- రస్ తనూరా తీరంలో ఆదివారం ఉదయం ఈ ఘటన
- ప్రమాద కారణాలపై సౌదీ ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశం
- మృతుల కుటుంబాలకు ఇంధన మంత్రిత్వ శాఖ సంతాపం

# మోదీకి సీషెల్స్ గౌరవ పురస్కారం ప్రదానం

### భారత్, సీషెల్స్‌ల ఉమ్మడి ఇల్లు ఈ సముద్రమే

- హిందూ మహాసముద్రం అవకాశాల సంద్రం
- ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలకు సముద్ర భద్రతే కేంద్రం
- ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్య
- సీషెల్స్ అధ్యక్షుడు ప్యాట్రిక్ హెర్మినీతో చర్చలు



ఢిల్లీ: ప్రధాని మోదీకి సీషెల్స్ ప్రభుత్వం 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్'అనే గౌరవ పురస్కారాన్ని ప్రదానం చేసింది. సీషెల్స్ అధ్యక్షుడు హెర్మినీ ఆయనను ఈ పురస్కారంతో మిగతా 2 లో

# ఉప్పల్‌లో జూలై 2న భూపోరాటానికి పిలుపు

### ఆ సినిమా టైటిల్ కు అర్థం ఏమిటో పవన్ కల్యాణ్ ను అడగండి: కవిత

- 'ఇడుపు కాయితం' టైటిల్‌పై రాజుకున్న వివాదం
- అర్థం తెలియాలంటే పవన్‌ను అడగాలన్న కవిత
- తెలంగాణ యాసను రేవంత్ రెడ్డి కాపాడటం లేదని విమర్శ
- తెలంగాణ అస్తిత్వంపై దాడి జరుగుతోందని ఆవేదన



హైదరాబాద్: టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత మరోసారి తనదైన శైలిలో మిగతా 2 లో

## కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులు



2లో

- మళ్లీ భగ్గుమన్న పశ్చిమాసియా.. అమెరికా దాడులకు ప్రతీకారంగా బహ్రెయిన్, కువైట్ లను టార్గెట్ చేసిన ఇరాన్
- తమపై అమెరికా జరిపిన దాడులకు ప్రతీకారంగా ఈ చర్య చేపట్టినట్లు ఇరాన్ ప్రకటన

## తెలంగాణలో 32 శాతం లోటు.. ఏపీలో సాధారణ వర్షపాతం

### దేశంలో దోబూచులాడుతున్న నైరుతి రుతుపవనాలు

- స్తంభించిన నైరుతి రుతుపవనాలు.. దేశంలో వర్షాభావ పరిస్థితులు
- జూన్ 28 నాటికి దేశవ్యాప్తంగా 45 శాతం వర్షపాత లోటు నమోదు
- ఖరీఫ్ సాగుపై తీవ్ర ప్రభావం.. రైతాంగంలో పెరుగుతున్న ఆందోళన
- ఎల్‌నినో ప్రభావంతోనే రుతుపవనాలు బలహీనపడ్డాయని నిపుణుల అంచనా



ఢిల్లీ: నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించినప్పటికీ, పూర్తి స్థాయిలో వర్షపాతం నమోదు కావడంలేదు. కొన్నిరోజులు చురుగ్గా ఉంటే, మరికొన్ని రోజులు నిలిచిపోయే పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు మిగతా 2 లో

# సుంకేశ్వరిలో లక్ష్మమ్మ అవ్వ రథోత్సవం వైభవం..

## – వేలాది భక్తుల తాకిడి



మంత్రాలయం,శివసూర్య ప్రతినిధి, జూన్ 29: మంత్రాలయం మండలం సుంకేశ్వరి గ్రామంలో గ్రామ దేవత లక్ష్మమ్మ అవ్వ వార్షిక రథోత్సవం భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ పెద్దలు, ప్రజలు, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు, మంగళహారతులు ఘనంగా నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాలు, మేళతాళాల నడుమ అమ్మవారి రథాన్ని గ్రామ ఆలయం నుంచి ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. భక్తులు "అమ్మ తల్లి జై" నినాదాలతో రథాన్ని లాగారు. రథోత్సవం సందర్భంగా గ్రామ మహిళలు పిండి వంటలు, పాయసం తదితర నైవేద్యాలు తయారుచేసి అమ్మవారికి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవం ప్రశాంతంగా జరిగేందుకు మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# శ్రీ మఠంలో సత్యనారాయణ వ్రతం



మంత్రాలయం,శివసూర్య,జూన్ 29: మంత్రాలయం శ్రీ మఠంలో పౌర్ణమి సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం భక్తిశ్రద్ధలతో జరిగింది. స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం చేశారు. ధూప, దీప నైవేద్యాలు సమర్పించి వ్రత కథ పారాయణం చేశారు. వ్రత సేవలో పాల్గొన్న భక్తులను అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పౌర్ణమి రోజు ఈ వ్రతం ఆచరిస్తే సకల సంపదలు, సుఖశాంతులు, కుటుంబ క్షేమం కలుగుతుందని అర్చకులు భక్తులకు తెలిపారు.

# తుంగభద్ర తీరంలో గోదాం దగ్ధం.. లక్ష రూపాయల మేర నష్టం



మంత్రాలయం,శివసూర్య, జూన్ 29: తుంగభద్ర నది తీరంలో హోటల్ వ్యాపారం చేస్తున్న జంగం రంగస్వామికి చెందిన గోదాం అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయి బూడిదైంది. హోటల్‌కు అవసరమైన సామాగ్రిని భద్రపరిచేందుకు రంగస్వామి నది తీరం పక్కనే ఉన్న ఒక గోదామును అద్దెకు తీసుకున్నారు. ఆ గోదాములో ఫ్రిజ్, గ్రైండర్, వంట సామాగ్రితో పాటు నిత్యావసర కిరాణా వస్తువులను నిల్వ చేశారు. ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో క్షణాల్లోనే మొత్తం గోదాం అగ్నికి ఆహుతైంది. లోపల ఉన్న విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు, సరుకులు అన్నీ కాలిపోయాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.1 లక్ష వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు రంగస్వామి తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఎమ్మిగనూరు నుంచి ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను కష్టపడి అదుపులోకి తెచ్చారు. అయితే అప్పటికే గోదాంలోని సామాగ్రి మొత్తం దగ్ధం కావడంతో వ్యాపారికి తీవ్ర ఆర్థిక నష్టం కలిగింది. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# ఏరువాక పండగ వేళ మంత్రాలయంలో దుర్ఘటన..

## రెండు ఎద్దులు నదిలో మునిగి మృతి



మంత్రాలయం,శివసూర్య, జూన్ 29: రైతులకు పండగలాంటి ఏరువాక పౌర్ణమి రోజు మంత్రాలయం మండలంలో విషాదం చోటుచేసుకుంది. స్థానిక రైతు సురేశ్ తనకు చెందిన రెండు ఎద్దులను పండగ సందర్భంగా పవిత్రంగా స్నానం చేయించేందుకు ఎద్దుల బండితో తుంగభద్ర నది తీరానికి తీసుకెళ్లారు. నదిలోకి దించిన సమయంలో ఎద్దులు అదుపుతప్పి ఒక్కసారిగా లోతైన నీటిలోకి వెళ్లిపోయాయి. బయటకు లాగేలోపే రెండు ఎద్దులు నీట మునిగి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాయి.సుమారు రూ.5 లక్షల విలువైన ఎద్దులు కళ్లముందే మరణించడంతో రైతు సురేశ్ తట్టుకోలేక గుండె పగిలేలా రోదించాడు. పండగ రోజే ఇలాంటి విషాదం చోటుచేసుకోవడంతో గ్రామమంతా కన్నీరు మున్నీరైంది. జీవనాధారమైన ఎద్దులను కోల్పోయిన రైతును వెంటనే ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఏరువాక పోటీల్లో హోరాహోరి..

# నర్సిరెడ్డి ఎద్దులు విజేతగా నిలిచాయి



మంత్రాలయం, శివసూర్య,జూన్ 29: ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఇంటికి రాగానే ఉత్సాహంతో అత్యంత సంతోషంగా జరుపుకునే వేడుక ఏరువాక పౌర్ణమి పండుగను ఘనంగా నిర్వహించుకొన్నారు. సోమవారం ఏరువాక పౌర్ణమి పండుగను పురస్కరించుకుని తెల్లవారుజామున రైతులు లేచి ఇళ్లలో పిండివంటలతో గ్రామ దేవత సుంకలమ్మ కు నైవేద్య సమర్పణతో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా తమ ఎద్దులకు స్నానాలతో శుభ్రం చేసి రంగులు వేసి నడిచిన ఎద్దుల నుంచి గజ్జల శబ్దం వినిపించే విధంగా అందంగా అలంకరించారు. పిల్లా పాపలతో కొత్త దుస్తులు ధరించి సంబరాలతో వేడుక జరుపుకున్నారు. సాయంత్రం సంతమార్కెట్ లోని మైదానంలో రాజకీయ నాయకుల సమక్షంలో ఎద్దుల పారువేట నిర్వహించగా నర్సిరెడ్డి అనే రైతుకు చెందిన వృషభం గెలుపు సాధించింది. ఈ నేపథ్యంలో విజయం సాధించిన ఎద్దును గ్రామ ప్రధాన రహదారిలో ఊరేగించారు. అదే విధంగా మండల పరిధిలోని వగరూరు తిమ్మాపురం చెట్నిహల్లి సూగూరు గ్రామాల్లో కూడా రైతులు ఏరువాక పౌర్ణమి వేడుక ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ దస్తగిరి బాబు ఎస్సై మల్లికార్జున ఆధ్వర్యంలో తగిన పోలీసు భద్రత కల్పించి పండుగ విజయవంతంలో భాగస్వాములు అయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మాజీ సర్పంచ్ పన్నగ వెంకటేష్ స్వామి పూజారి వ్యాసరాజాచార్, మాజీ సర్పంచ్ వైసిపి మండల ఉపాధ్యక్షులు తెల్లబండ్ల భీమయ్య వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర టిడిపి ఎంపిటిసి సభ్యులు మేకల వెంకటేష్ సొసైటీ డైరెక్టర్ డిసి తిమ్మప్ప మండల సెక్రటరీ కంసాలి నరసింహ మేకల నరసింహ హైస్కూల్ విద్యాకమిటి చైర్మన్ మడ్రి నరసింహ చిన్న సుంకప్ప గనేకంటి రఘు రామకృష్ణ చిన్న భీమ గనేకంటి గురురాజ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయునికి ఘన సన్మానం



నందవరం,శివసూర్య,జూన్ 29: మండల పరిధిలోని మాచాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల (ఎస్సీ కాలనీ ) నందు పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు కాశయ్య ను , వారి సతీమణిని మండల విద్యాధికారులు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు సిఆర్ఎంటిలు కలిసి సోమవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారులు గోవిందు, రఘునాథ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పదవీ విరమణ అనేది సర్వసాధారణమైనప్పటికీ విద్యార్థులకు, విద్యాభివృద్ధికి వారు చేసిన సేవలు మరువలేని వన్నారు. పదవీ విరమణ సన్మాన గ్రహీత కాశయ్య నీతి, నిజాయితీ నిబద్ధత కలిగినవాడన్నారు. అంతేకాకుండా వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసే వారన్నారు. సన్మాన సభకు హాజరైన వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సురేష్ రాజు, ఎండి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, విద్యాసాగర్, శివప్రసాద్, మరికొందరు ఉపాధ్యాయులు మాట్లాడుతూ కాశయ్య విద్యాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు గోవిందు, రఘునాథ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సురేష్ రాజు, ఎండి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మేఘన, ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, శివప్రసాద్, చాందిని, సిఆర్ఎంటిలు ఉరుకుందు, పుల్లన్న, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ సిబ్బంది, గ్రామ ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# బనవాసిలో జిల్లా స్థాయిలో ఘనంగా ఏరువాక కార్యక్రమం నిర్వహణ



బనవాసి శివసూర్య,జూన్ 29: కర్నూలు జిల్లా యెమ్మిగనూరు మండలంలోని బనవాసి గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి పి.ఎల్. వరలక్ష్మి అధ్యక్షతన జిల్లా స్థాయిలో ఏరువాక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ సంయుక్త కలెక్టర్ శ్రీ నూరుల్ కౌమార్, కర్నూలు ఎమ్మెల్సీ శ్రీ బి.టి. నాయుడు, ఆదోని ఎమ్మెల్యే డా. పార్థసారథి, యెమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ రాఘవేంద్ర చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో అతిథులు భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, రైతులు సమృద్ధిగా పంటలు పండాలని, జిల్లాలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రార్థనలు చేశారు. అనంతరం సంప్రదాయ పద్ధతిలో పొలాన్ని నాగలితో దున్ని నవధాన్యాలను విత్తి ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం ముఖ్య అతిథులు ఎల్-నినో పరిస్థితులను ఎదుర్కొనే సాగు విధానాలపై కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), బనవాసి రూపొందించిన ప్రత్యేక సమాచార పుస్తకాన్ని (జుశ్రీ చీఱశీ దీశీశీఎశ్రీవ్) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎల్-నినో పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించేందుకు రైతులు అనుసరించాల్సిన శాస్త్రీయ సాగు విధానాలు, తేమ సంరక్షణ చర్యలు, అంతర పంటల సాగు, తక్కువ వ్యవధి పంటల ఎంపిక, సమతుల్య ఎరువుల వినియోగం, వర్షాభావ పరిస్థితులకు అనుగుణమైన పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. వ్యవసాయ రంగంలో వినూత్న పద్ధతులను అవలంబించి ఆదర్శంగా నిలిచిన ఐదుగురు ప్రగతిశీల రైతులను ముఖ్య అతిథులు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన రైతు అవగాహన సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు ూూూ×మీ యాప్ వినియోగం, ఎరువుల పంపిణీ విధానం, పంటల నమోదు, శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించగా, ఉద్యానవన శాఖ అధికారులు ఉద్యాన పంటల ప్రోత్సాహక పథకాలు, పశుసంవర్ధక శాఖ అధికారులు పశువుల ఆరోగ్య సంరక్షణ, టీకాల కార్యక్రమాలు మరియు ప్రభుత్వ పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ(ఆర్) యెమ్మిగనూరు, ఏడీఏ(ఆర్) ఆదోని, యెమ్మిగనూరు మరియు ఆదోని మండల వ్యవసాయ అధికారులు (పీూూం), ఉద్యానవన శాఖ అధికారి, పశుసంవర్ధక శాఖ అధికారి, కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) బనవాసి శాస్త్రవేత్తలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఫీూలు) ప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ సంయుక్త కలెక్టర్ శ్రీ నూరుల్ కౌమార్, ఎమ్మెల్సీ శ్రీ బి.టి. నాయుడు, ఎమ్మెల్యే డా. పార్థసారథి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని, ఎల్-నినో పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సాగు విధానాలను అవలంబించి, వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సాంకేతిక సూచనలను పాటించడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు.

# రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట



నందవరం,శివసూర్య,జూన్ 29 : రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెదేపా మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి స్పష్టం చేశారు.సోమవారం మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలోఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు రైతు సేవా కేంద్రం నందు తెదేపా మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి టిడిపి గ్రామ అధ్యక్షులు ఎం ఎర్రన్న,గ్రామ టీడీపి నాయకులు,అగ్రికల్చర్ అసిస్టెంట్ మేరి లతో కలిసి రైతులకు యూరియా సంచులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.గతంలో ఎరువుల కొరత,అధిక ధరల సమస్యలు రైతులను ఇబ్బందులకు గురి చేశాయని,ప్రస్తుతం ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో ఎరువుల సరఫరాను పటిష్టంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, వ్యవసాయ రంగ అభివృద్ధే రాష్ట్రాభివృద్ధికి మూలమని భావించి రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,సాగునీటి సదుపాయాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని నాయకులు సూచించారు.రైతులు యూరియాను తగిన మోతాదులో వాడాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి ఎం ప్రభుదాసు,టిడిపి నాయకులు జగన్నాథరెడ్డి,గంగవరం డబ్ల్యుయుఎ ప్రెసిడెంట్ బోయ ఎర్రం నాయుడు,నాయకులు చిన్న దావీదు,ఏసేపు,సురేష్,జి దుబ్బన్న, ఆంధ్రయ్య,బోయ ఉరుకుందు,బోయ బుడ్డ రంగన్న,గొల్ల రవి,బోయ రవి,అయ్యన్న, ఆంజనేయులు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు...



గట్టు (శివసూర్య ): జోగులాంబ గద్వాల జిల్లాలో అంగరంగ వైభవంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు. తుంగభద్ర నదీ ప్రాంతమైన నడిగడ్డ జోగులాంబ గద్వాల జిల్లాలో ఏరువాక పౌర్ణమి పండుగను రైతులు ఘనంగా జరుపుకున్నారు. గట్టు మండలం మాచర్ల గ్రామ సర్పంచ్ బుడకల వజ్రమ్మ ప్రజలందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏరువాక పండుగ గురించి ఆమె మాట్లాడుతూ, రోహిణి కార్తె ముగిసే తొలకరి చినుకులు మోసుకొచ్చే మృగసిర కార్తె ఆగమనాన్ని స్వాగతిస్తూ వ్యవసాయ సంవత్సరానికి రైతులు పనులకు శ్రీకారం చుట్టి ఈ పండుగ నడిగడ్డ ప్రాంత సంస్కృతిలో ప్రత్యేక స్థానం ఉన్నదని ఆమె పేర్కొన్నారు. రైతు శ్రేయస్సుకు యశస్సు కు ప్రత్యేక గా నిలిచే ఈ పండుగ, ఏరు అంటే నాగలి ఏరువాక అంటే భూమిని దుక్కి దున్ని సిద్ధం చేయడం అని అర్థం. మృగశిర కార్తె ప్రవేశంలో తొలకరి చినుకులు పడగానే రైతులు తమ భూములను దుక్కి దున్ని సిద్ధం చేస్తారు. రైతులు ఈ ఏరువాక పౌర్ణమికి విత్తనాలు వేయడానికి శుభ ముహూర్తంగా భావిస్తారు. వ్యవసాయం మొదలు పెట్టే ముందు తమకు అండగా ఉండే మూగజీవాలైన ఎద్దులను పూజించటం ఈ పండుగ ప్రత్యేకత. ఈ ఏరువాక పండుగ రోజు ఎద్దులను మంచినీటితో శుభ్రపరిచి రంగులతో అలంకరించి ఎద్దులను ఊరేగించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయంలో భాగంగా ప్రతి పండుగకు ప్రత్యేక స్థానం ఉండటం భారతీయులు చేసుకున్న గొప్ప అదృష్టంగా భావిస్తారు.

# రాజాపురంలో "మన గుడి" కార్యక్రమం విజయవంతం

## – చక్రవర్తి చార్యులు



అలంపూర్, శివసూర్య జూన్ 29: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మండలం రాజాపురం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ గుంటి రంగనాథ స్వామి ఆలయంలో "మన గుడి" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆధ్యాత్మిక ప్రసంగం చేసిన జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యులు, దేవాలయాలు ధర్మ పరిరక్షణకు కేంద్ర బిందువులని, ప్రతి ఒక్కరూ ఆలయ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిన్న హనుమంతు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే ఆలయ అర్చకులు పులికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిసింది.

# ఏరువాక పౌర్ణమి సందర్భంగా లక్ష్మీ నరసింహ హోమం నిర్వహించిన జిల్లా అర్చక సంఘం



**ఐజ, శివసూర్య జూన్ 29: జిల్లా అర్చక సంఘం ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ ఆరవ వార్డులోని శ్రీ రంగనాథ స్వామి ఆలయం లో ఏరువాక పౌర్ణమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో లక్ష్మీ నరసింహ హోమం నిర్వహించడం జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజల్లో భాగమయ్యారు. లోక కళ్యాణార్థం త్వరలో వరుణ యాగం నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యులు తెలిపారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించమని సందర్భంగా తెలియజేయడం జరిగింది.**

# జేష్ఠ పౌర్ణమి రోజున

# శ్రీ గుంటిరంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు ఆచార్య



ఐజ, శివసూర్య జూన్ 29 : జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ ఆరవ వార్డు తుపత్రాల గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి గుంటిరంగనాథ స్వామికి అధిక జ్యేష్ట మాసం ఏరువాక పౌర్ణమి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి గుంటిరంగనాథ స్వామికి పట్టణ మరియు గ్రామప్రజలందరూ భక్తిశ్రద్ధలతో కేశవ నామాలతో రామానుజాచార్యఅష్టోత్తర శతనామావళి స్మరించుకొని భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి యొక్క గోవిందం భజగోవిందం హనుమాన్ చాలీసా విష్ణు సహస్ర నామావళి అష్టోత్తరాలు పల్లకి సేవతో ఊరేగింపుగా భక్తాదులందరూ భక్తి ప్రపత్తులతో కార్యక్రమాలు నిర్వహించి భక్తులు స్వామివారికి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. అనంతరం స్వామివారికి కాయ కర్పూరాలు తీర్థప్రసాదాలను సమర్పించుకొని మొక్కులను చెల్లించుకుని అనంతరం ఆలయ అర్చకులు ఆచార్య శ్రీ వైష్ణవం చక్రవర్తి చార్యులు భక్తాదులందరికీ ఆశీర్వచనాలు మంగళా శాసనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్రాములు రమేష్ కౌన్సిలర్ మహేశ్వరివెంకన్నగౌడ్ రఘు శంకర్ ఆంజనేయులు వీరేష్ పాండు అమర్ సరస్వతి చిన్నఆంజనేయులు గ్రామ ప్రజలు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## – వాసుదేవశర్మ



బొగ్గులకుంట, శివసూర్య, జూన్ 29: రేపు నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ప్రమాణ స్వీకార మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు ధవళతాబాద్ వాసుదేవశర్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం రెండు గంటలకు భోజన సమయం విరమించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు, తాలూకా ఇన్‌చార్జీలు, మండల ఇన్‌చార్జీలు పెద్ద సంఖ్యలో హాజరై రాష్ట్ర సంఘ పటిష్టతకు కృషి చేయాలని ఆయన సూచించారు. సంఘ ఐక్యతను బలోపేతం చేస్తూ ఈ ప్రమాణ స్వీకార సభను ఘనవిజయం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# రైతన్నకు ఏరువాక పున్నమి శుభాకాంక్షలు

## రైతు ఎదగాలంటే ప్రత్యేక భారీ రాయితీలు తప్పనిసరి...

## అల్యూ మినియం మ్యానుఫ్యాక్చరింగ్,

## స్విమ్మింగ్ పూల్ కే డి డి ఏ సెక్రటరీ రాము యాదవ్..




కర్నూలు,శివసూర్య, జూన్ 29: దేశానికే వెన్నెముకగా నిలుస్తున్న రైతన్న జీవితం నానాటికి దిగజారి పోతుందని.. ఒకప్పుడు రైతే రాజు అన్న దానిని తిరిగి గర్వంగా చెప్పుకునే స్థాయికి రైతన్నలు ఎదగాలంటే ప్రత్యేక మైన భారీ రాయితీలు కల్పించినప్పుడే అది సాధ్యం అవుతుందని అల్యూ మినియం మ్యాను ఫ్యాక్చరింగ్ మరియు స్విమ్మింగ్ పూల్ కే డి డి ఏ సెక్రటరీ రాము యాదవ్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా.. భూమాత, గోమాతను కలుపుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎడ్లతో నాగలి దున్నుతూ కొత్త సాగు సీజన్‌కు శుభారంభం పలకాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు కుటుంబంలో గోమాతను భాగస్వామిగా చేసుకుని ఏరువాక పున్నమి రోజున పొలంలో ప్రవేశింప చేస్తే సకల శుభాలు కలుగుతాయని చెప్పారు. రైతన్నలు తమ పంట పొలాల్లో కొత్త ఆశలు చిగురింప చేసుకుంటూ.. సిరిసంపదల నూతన ప్రారంభానికి ప్రకృతి ప్రసాదించిన పునీతమైన పర్వదినం రోజున సాగు చేసేందుకు సిద్ధమైన రైతులు అనుకున్న స్థాయిలో పంట దిగుబడులు సాధించాలని అయన ఆకాంక్షించారు. రైతన్న అహర్నిశలు కష్టపడి పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలదే అన్నారు. ఈ ఏరువాక పున్నమి నుండి పాలక ప్రభుత్వాలు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని రైతే రాజు అనేలా రాయితీలు, పంట ఉత్పత్తులు రైతన్నల ఇంటికి చేరుకునే లోపుగిట్టుబాటు ధర కల్పించి వారి ముఖాల్లో చిరు నవ్వులు చిందేలా ఉండాలని రాము యాదవ్ కోరారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఎంఈఓ లను తక్షణమే నియమించాలి

## బానోత్ దుర్గాప్రసాద్ డిమాండ్



జూలూరుపాడు జూన్ 29 భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంఈఓ లను నియమించకపోవడం వలన విద్యాశాఖ వ్యవస్థ ప్రతి మండలంలో అధోగతిగా మారిన పరిస్థితి కనపడుతుంది మరి ముఖ్యంగా జూలూరుపాడు మండలం చూసుకుంటే రెగ్యులర్ ఎంఈఓ లేక కాకర్ల రామకృష్ణాపురం కొత్తూరు గ్రామాలలో ప్రభుత్వ స్కూలు మూతబడిన పరిస్థితి కనపడుతుంది ఈ పరిస్థితిని అంతా గమనించి తక్షణమే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెగ్యులర్ ఎంఈఓ లను నియమించాలని ఆయన ప్రధానంగా డిమాండ్ చేశారు ఇష్టానుసారంగా ఇన్చార్జిల వ్యవహార శైలి ప్రతి మండలంలో రెగ్యులర్ ఎంఈఓ లేక ఇన్చార్జిలను నియమిస్తే కొందరు అదే మండలానికి సంబంధించిన హెచ్ఎంలు ఇన్చార్జిలుగా ఉండగా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు అంటూ కొన్ని మండలాల ప్రజలు వారి ఆవేదనను వ్యక్తపరుస్తున్నారని ఇది ఇలానే కంటిన్యూ అయితే పిల్లల చదువుపై పెనుబారం పడే అవకాశం ఉంది కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యలన్నిటిని పరిష్కరించే దశగా తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఎంఈఓ లను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూలూరుపాడు మండల గౌరవ అధ్యక్షులు నరసింహారావు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు మండల జనసేనలో పదవుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**ఆసక్తి గల జనసైనికులు దరఖాస్తు చేసుకోవాలని పిలుపు**



కొయ్యూరు జూన్ 29: జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ రాష్ట్ర నాయకత్వం చేపట్టిన నిర్మాణ సారధుల సమాచార సేకరణ కార్యక్రమంలో భాగంగా కొయ్యూరు మండలానికి చెందిన సమాచార సేకరణ కమిటీ సభ్యులు సెగ్గే భావన సాయి జయంతి, చిప్పల సత్తిబాబు (సిద్దూ) సోమవారం అరకు పార్లమెంటరీ పరిశీలకులు, ఎమ్మెల్సీ కె. నాగబాబుని అరకులో కలిసి మండల స్థాయి పార్టీ నిర్మాణంపై చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంగళవారం (30-06-2026) కొయ్యూరు మండలానికి చెందిన జనసైనికులు, ఉద్యమి సాధక్ సభ్యులు, ప్రస్తుతం పార్టీకి సేవలందిస్తున్న నాయకులు, అలాగే మండల అధ్యక్షుడు, మండల ఇన్‌చార్జి, మండల కార్యదర్శి, ఉపాధ్యక్షులు, ఆర్గనైజర్లు, సోషల్ మీడియా విభాగం తదితర వివిధ మండల స్థాయి పదవులను ఆశిస్తున్న వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పార్టీ సిద్ధాంతాలపై అవగాహనతో పాటు సామాజిక సమస్యలపై పనిచేసే ఆసక్తి, సేవాభావం కలిగిన వారికి ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు పాడేరు వెళ్లి తాము ఏ పదవిని ఆశిస్తున్నారో, జనసేన పార్టీ అభివృద్ధికి ఏ విధంగా సేవలందించగలరో వివరాలతో దరఖాస్తు సమర్పించాలని సూచించారు.మరిన్ని వివరాల కోసం సమాచార సేకరణ కమిటీ సభ్యులు భావన సాయి జయంతి -- 9347741450, చిప్పల సత్తిబాబు (సిద్దూ) -- 8500086591 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా శ్రీ పాకలపాటి గురుదేవుల జయంతి

**అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం**

**చింతపల్లి, భీమసింగిలో 'మహా కరుణ' శాకాహార ర్యాలీ**

**మూగజీవాలను ప్రేమించాలని భక్తులకు పిలుపు**

**ర్యాలీలో పాల్గొన్న 11 మండలాల ధ్యానులు**




( అల్లూరి జిల్లా చింతపల్లి) (ఆర్ సాగర్:- జూన్ 29): శ్రీ పాకలపాటి గురుదేవుల జన్మదినం (జ్యేష్ఠ పౌర్ణమి) వేడుకలను చింతపల్లి మండలం కొత్తపాలెం పంచాయతీ భీమసింగి గ్రామంలో సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని భీమసింగిలోని గురుదేవుల ఆశ్రమం ఆధ్వర్యంలో 'మహా కరుణ - అహింసాయుత శాకాహార ర్యాలీ'ని కన్నులపండువగా చేపట్టారు. ఆశ్రమ నిర్వాహకురాలు దేవి రజిత పర్యవేక్షణలో చింతపల్లి మండల కేంద్రంతో పాటు, భీమసింగి తదితర గ్రామాలలో జరిగిన ఈ ర్యాలీలో సుమారు 11 మండలాల నుంచి విచ్చేసిన భక్తులు, ధ్యానులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వీధుల గుండా సాగిన ఈ ప్రదర్శనలో.. “ధ్యానమంటే శ్వాసమీద ధ్యాస”, “శాకాహారం తినండి - ఆరోగ్యంగా జీవించండి”, “మాంసం తినకండి”, “మూగ జీవులను ప్రేమించండి” అని రాసి ఉన్న ప్లకార్డులు, భారీ ఫ్లెక్సీలను చేతబూని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. జీవహింస మహా పాపమని, జంతువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. మనిషి సంపూర్ణ ఆరోగ్యంతో, ఆనందంగా జీవించాలంటే కేవలం శాకాహారాన్ని మాత్రమే భుజించాలని సూచించారు. ప్రతి సంవత్సరం జ్యేష్ఠ పౌర్ణమి నాడు బాబుగారి పుట్టినరోజు సందర్భంగా ఈ విధమైన అహింసాయుత ర్యాలీని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని వారు వెల్లడించారు.

## సి.ఆర్ మీడియా అకాడమీ ఆంధ్ర ప్రదేశ్ వారు నిర్వహించిన

**పునశ్చరణ శిక్షణా తరగతుల ప్రారంభించారు.**



పాలకొల్లు జూన్ 29. .: కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు. సి.ఆర్ మీడియా అకాడమీ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మరియు ఐజేయు, ఏపీయూడబ్ల్యూజే జాతీయ కార్యవర్గ సభ్యులు డి సోమసుందర్ చేతుల మీదుగా శిక్షణ పాల్గొన్న పత్రాన్ని అందుకోవడం జరిగింది. పాలకొల్లు సూర్య రిపోర్టర్ పులపర్తి నరసింహారావు(నాని)

## రైతు భరోసా నిధుల విడుదలపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం మధిర సభ రద్దు




తెలంగాణ,జూన్ 29,.: తెలంగాణ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత తీపి కబురు అందించింది. ఎప్పుడెప్పుడా అని అన్నదాతలు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న రైతు భరోసా నిధుల విడుదలకు అంతా సిద్ధమైంది. మంగళవారం సాయంత్రమే సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి రైతుల ఖాతాల్లోకి ఈ నిధులను జమ చేయనున్నారు. అయితే ఈ సదస్సు నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం చివరి నిమిషంలో ఒక కీలక నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి మంగళవారం ఖమ్మం జిల్లా మధిరలో భారీ ఎత్తున రైతు సభ నిర్వహించి,అక్కడి నుంచే ఈ పథకం నిధులను విడుదల చేయా లని ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.అయితే రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యం లో ఖమ్మం జిల్లా లో సభ నిర్వహణకు వాతావర ణం అనుకూలించలేదు,దీంతో రైతులు, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మధిర రైతు సభను ప్రభుత్వం తక్షణమే రద్దు చేసింది,హైదరాబాద్ శిల్పకళా వేదికకు మారిన సదస్సు, మధిరలో బహిరంగ సభ రద్దయిన ప్పటికీ,నిధుల విడుదలలో ఎలాం టి ఆలస్యం జరగకూడదని సీఎం రేవంత్ రెడ్డి భావించారు. అందుకే ఈ సదస్సును తక్షణమే హైదరా బాద్‌కు తరలించారు, మంగళ వారం సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక లో రైతు భరోసా సమావేశం జరగ నుంది. ఈ సదస్సులోనే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి నిధులను రైతుల అకౌంట్లలో జమ చేస్తారు,రైతు భరోసా మార్గదర్శ కాలపై సుదీర్ఘ కసరత్తు చేసిన ప్రభుత్వం,అర్హులైన ప్రతి రైతుకూ ఈ సహాయం అందేలా చర్యలు తీసుకుంది. పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఈ వానాకాలం సీజన్‌లో ఈ నిధులు ఎంతో ఊరటనివ్వను న్నాయి.మంగళవారం సాయంత్రం 4 గంటల తర్వాత ముఖ్యమంత్రి బటన్ నొక్కగానే డీబీటీ ద్వారా నిధుల జమ ప్రక్రియ ప్రారంభం కానుంది.

# అంతర్లలో అంగరంగ వైభవంగా ఏరువాక

**ఎద్దుల పూజలతో ఖరీఫ్ పనులకు లాంఛనంగా శ్రీకారం**

**సాంప్రదాయ, ఆధునిక పద్ధతుల మేళవింపుతోనే అధిక దిగుబడులు**



అల్లూరి జిల్లా చింతపల్లి : ఆర్ సాగర్:-జూన్ 29: మండల వ్యవసాయాధికారి మధుసూదనరావు మండలంలోని అంతర్ల గ్రామంలో సోమవారం ఏరువాక పౌర్ణమి వేడుకలు పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలను మండల వ్యవసాయ అధికారి కే.మధుసూదనరావు ఆధ్వర్యంలో, చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, కూటమి నాయకుల సమక్షంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. తొలకరి పలకరింపుతో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని రైతులు ఉదయాన్నే వ్యవసాయానికి మూలాధారమైన తమ ఎద్దులను అందంగా ముస్తాబు చేసి, భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం పొలాల్లో దుక్కులు దున్నడం ద్వారా ఈ ఏటి ఖరీఫ్ వ్యవసాయ పనులకు లాంఛనంగా శ్రీకారం చుట్టారు. ఈ వేడుకలు రైతాంగంలో నూతన ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, గ్రామీణ సాంప్రదాయ వ్యవసాయ సంస్కృతిని కళ్లకు కట్టాయి. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త, వ్యవసాయ విస్తరణ అధికారి డాక్టర్ పి.బాల హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షాకాల వ్యవసాయ పనుల ప్రారంభానికి సంకేతమైన ఏరువాక పౌర్ణమికి రైతుల జీవితాల్లో విశిష్ట స్థానం ఉందన్నారు. రైతులు తమ పాత సాంప్రదాయ పద్ధతులకు ఆధునిక సాంకేతికతను జోడించడం ద్వారా వ్యవసాయంలో ఆశించిన స్థాయికి మించి అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ అబ్బాయి నాయుడు మాట్లాడుతూ.. ఏరువాక పౌర్ణమి రైతుల ఐక్యతకు, వ్యవసాయ అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అందిస్తున్న రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు తదితర సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చింతపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు అందించే సాంకేతిక సూచనలు, యాజమాన్య పద్ధతులను పాటించి పంట దిగుబడులు పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ పి.బాల హుస్సేన్ రెడ్డి, డాక్టర్ డి.వెంకటేష్ బాబు, డాక్టర్ పి.జోగారావు, మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ నాయకులు, అంతర్ల గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

# కలెక్టరేట్ ను ముట్టడించిన కార్మికులు




ములుగు జిల్లా వాజేడు మండలం జూన్ 29 కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా. ములుగు:- గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల నుండి ఏడు నెలల వరకు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. కలెక్టర్ స్పందించి డిపిఒ వెంకయ్య మాట్లాడుతూ జూలై ఫస్ట్ తారీకు తర్వాత పెండింగ్ వేతనాలు కంపల్సరిగా ప్రభుత్వాన్ని నిర్ణయించిన ప్రకారం వేతనాలు చెల్లిస్తామని మాటియడం జరిగింది మరియు ఏవో రాజ్ కుమార్ ఆందోళనకారుల వద్దకు పంపించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వారికి ఇవ్వడం జరిగింది. జూలై ఒకటో తారీకు



వరకు పెండింగ్ వేతనాలు మొత్తం విడుదల చేస్తామని డిపిఒ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొప్పుల రఘుపతి, రత్నం రాజేందర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులకు వాజేడు, వెంకటాపురం మండలాలో ఐదు నుంచి ఏడు నెలలు వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని, జిల్లా మొత్తం మూడు నెలలు పెండింగ్ వేతనాలు ఉన్నాయని అన్నారు. గతంలో గ్రామ పంచాయతీల నుండే వేతనాలు తీసుకోవాలనే ప్రభుత్వ ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు రెండు నెలలుగా దశల వారీగా చేసిన పోరాటాల ఫలితంగా జూన్ 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క చొరవతో గ్రామపంచాయతీ కార్మికులకు నెలనెలా వేతనాలు చెల్లిస్తామని ప్రకటించారు. అందుకు అనుగుణంగా జీవో నెంబర్ 319 విడుదల చేసి 600 కోట్ల రూపాయల నిధులను కూడా విడుదల చేశారని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. కానీ రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో పెండింగ్ వేతనాలు పూర్తిగా చెల్లింపులు జరిగాయని ములుగు జిల్లాలో మాత్రం ఇప్పటివరకు పెండింగ్ వేతనాలు రాకపోవడంతో కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. అదేవిధంగా 319 జి లో పేర్కొన్న విధంగా కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని అక్రమ తొలగింపులు ఆపాలని ఆన్లైన్లో పేర్లు లేని వారి పేర్లు వెంటనే నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులను రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని అన్నారు. తద్వారా ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కార్మికులకు కూడా వేతనాలు పెరుగుతాయని అన్నారు. కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వేల్పుల మహేష్ , గ్రామపంచాయతీ కార్మికులు సురేష్, కొండయ్య, ఓదెలు ,రంజిత్, సురేష్, ఆదినారాయణ, సూర్యనారాయణ, శ్రీధర్, రతన్, సుభద్ర, శ్యామ్, భద్రయ్య, సాంబయ్య, వెంకటయ్య తదితరులు వందమంది పాల్గొన్నారు.

## ఆర్మూర్‌లో విద్యా సంస్థపై దాడి, మతోన్మాద శక్తులను వెంటనే అరెస్ట్ చేయాలి,నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను సస్పెండ్ చేయాలి



నిజామాబాద్ జిల్లా, జూన్ 29, .: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో విద్యాబుద్ధులు నేర్పే పాఠశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ అమీర్ ఖాన్ గారిపై జరిగిన భౌతిక దాడి, మరియు పాఠశాల సిబ్బందిని వేధించిన ఘటన పైన మీడియా తో ఎండీ షాదుల్లా మాట్లాడుతూ, ఉపాధ్యాయులు అమీర్ పైన దాడి ని మేము తీవ్రంగా ఖండి స్తున్నాము.తెలంగాణ రాష్ట్రంలో మతోన్మాద చర్యలకు, శాంతిభద్ర తలను కాలరాసే శక్తులకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావు లేదు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ ఘటనపై మా డిమాండ్లు, మతోన్మాద శక్తుల అరెస్ట్, పాఠశాల ప్రాంగణంలోకి చొరబడి దౌర్జన్యానికి పాల్పడిన మతోన్మాద శక్తులను గుర్తించి, వారిపై కఠిన మైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి మరియు వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి. అధికారులపై సస్పెన్షన్, ఈ ఘటన జరుగుతున్న సమయం లో,సదరు ప్రాంత ఎంఆర్ఓ, మరియు పోలీస్ అధికారులు అక్కడే ఉండి కూడా ప్రేక్షక పాత్ర వహించడం,దాడిని అడ్డుకోక పోగా పరోక్షంగా ప్రోత్సహించి నట్లుగా వ్యవహరించడం అత్యంత ఆందోళనకరం. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి,తమ విధులను నిర్వర్తించ డంలో ఘోరంగా విఫలమైన ఎంఆర్ఓ మరియు సంబంధిత పోలీస్ అధికారులను ప్రభుత్వం వెంటనే సస్పెండ్ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి, ఉర్దూ భాషను మతంతో ముడి పెట్టి,ఉపాధ్యాయులను అవమా నించడం మరియు పాఠశాలల్లో విద్వేషాన్ని రగిలించడం అత్యంత అభ్యంతరకరం.ఉర్దూ రాష్ట్ర రెండవ అధికార భాష అని గుర్తించుకోవాలి,రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణిం చి, విద్యా సంస్థల భద్రతను కాపాడటంతో పాటు, దోషులపై రాజీలేని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రిన్సిపాల్ అమీర్ ఖాన్ గారికి మరియు పాఠశాల సిబ్బందికి మా పూర్తి సంఘీభావాన్ని తెలియజేస్తు న్నాము. తెలంగాణ ప్రశాంతతను దెబ్బతీసే ఇలాంటి మతోన్మాద చర్యలను మేము ఏమాత్రం సహించేది లేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి, బాధ్యులం దరిపై కఠిన చర్యలు తీసుకోవా లని హెచ్చరిస్తున్నాము.

## నూతన అంగన్వాడి కేంద్ర భవనాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ....



జగిత్యాల జిల్లా,జూన్29, : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గంగాదేవిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చిన్నారుల సమగ్ర వికాసానికి, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించడంలో అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన మౌలిక వసతులు కల్పిస్తూ, ప్రతి చిన్నారికి మెరుగైన విద్య, పోషకాహారం, ఆరోగ్య సేవలు అందేలా కృషి చేస్తోందని పేర్కొన్నారు. నూతన అంగన్వాడి భవనం ద్వారా గ్రామంలోని చిన్నారులు, మహిళలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫాం అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,గ్రామ సర్పంచ్ కొలకాని జలంధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ వీరలక్ష్మి, డి డబ్ల్యు ఓ భాస్కర్, సూపర్వైజర్లు జ్యోతి, జానకి, ఉప సర్పంచ్ మని సాయి రావు, కాసారపు ప్రవీణ్ గౌడ్, కోమల్ల హనుమాన్లు ఊట్కూరి సురేందర్ రెడ్డి బోయబోతు రాజేశం ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడి టీచర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ సీఎం చిరంజీవి.. మళ్లీ రేవంత్ రెడ్డి పేరును మరిచిపో యారు,ఓ సందర్భంలో స్వయంగా రేవంత్ రెడ్డి తన పేరు మరిచి ముఖ్యమంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు





తెలంగాణ,జోన్ 29,: తెలంగాణ సీఎం చిరంజీవి అన్న రగ్బీ ఇండియా ప్రెసిడెంట్, సినీ నటుడు రాహుల్ బోస్,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరును ఎవరూ గుర్తుపెట్టుకోవడం లేదా? లేక తెలంగాణ సీఎంగా ఆయనను ఎవరూ గుర్తించడం లేదా?' అని నెటిజన్లలో సందేహాలు తీవ్రమవుతున్నాయి. ఆయన పేరు మరచిపోతు న్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఓ సందర్భంలో స్వయంగా రేవంత్‌రెడ్డే తన పేరు మరచి 'ముఖ్యమంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి'అన్నారు.తాజాగా హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం జరిగిన రగ్బీ ప్రీమియర్ లీగ్ రెండో దశ సీజన్ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవంలోనూ సీఎం రేవంత్‌రెడ్డికి భంగపాటే ఎదురైంది,ఈ కార్యక్రమంలో సినీనటుడు,రగ్బీ ఇండియా ప్రెసిడెంట్ రాహుల్ బోస్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి పేరు మరచిపోయి 'హానరబుల్ చీఫ్ మినిస్టర్ చిరంజీవి గారు సర్' అని సంభోదించారు.ఈ వీడియో నెట్టిం ట వైరల్ అయ్యింది, గతం లో నటుడు, యాంక ర్ బాలాదిత్య హైదరాబాద్‌లో జరిగిన వరల్డ్ తెలుగు ఫెడరేషన్ సభల్లో సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించే సమ యంలో 'సీఎం కిరణ్‌కుమార్' అని పలికారు. మరో కార్యక్రమంలో లేడీ యాంకర్ స్టేజీపై ముఖ్య మంత్రి పేరును చీఫ్ మినిస్టర్ శ్రీధర్‌బాబు'అని పిలిచారు,కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సిం గ్‌తో కలిసి రేవంత్‌రెడ్డి పాల్గొన్న ఓ కార్యక్రమంలోనూ వ్యాఖ్యాత తెలంగాణ సీఎం అని పలికి పేరు మర్చిపో యి చివరికి చెప్పకుం డానే వదిలేశారు. పుష్ప సినిమా సక్సెస్ మీట్‌లో సినీనటుడు అల్లు అర్జున్ సీఎం పేరును గౌరీనాథ్ అని ఏదో చెప్పబోయి తడబడ్డా రు.సోషల్ యాక్టివిస్టు బైరి నరేశ్ కూడా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ అని పలుకగా పక్కన ఉన్నవారు రేవంత్‌రెడ్డి అని ఉప్పందించారు.ఇక ఓ సమావే శంలో ఏపీ సీఎం చంద్రబాబు మాట్లాడుతూ 'గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి' అని చెప్పి కాసేపు ఆగిపోయారు,వెనుకాల నుంచి ఎవరో పేరు చెప్పడంతో రేవంత్ రెడ్డిగారు అని చెప్పి సంభాళించు కున్నారు.

## ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని సాంప్రదాయ బద్ధంగా పానకం కావిళ్ళు మహోత్సవం



ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రో లు జూన్ 29 : పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి బి, మహేశ్వర్ రెడ్డి సూచనల మేరకు ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని సాంప్రదాయ బద్ధంగా పానకం కావిళ్ళు మహోత్సవం ప్రారంభించారు. ఈ కార్యక్రమం సోమవారం నుండి నాలుగు రోజులు జరుగును అని కార్యనిర్వాహణాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, రైతులు, ప్రకాశం జిల్లా మార్టూరు నుండి వచ్చిన మహిళా రైతులు, ఉత్సవ కమిటీ మాజీ సభ్యులు చుంచు రమేష్ బాబు, గజ్జి ఆంజనేయులు, గుగులోతు రమేష్,ఆలయ సూపరెంటెంట్ డివిఎన్ రాజు ,ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్, ఆలయ ప్రధాన అర్చకులు ఎం గోపి బాబు అర్చకులు, వేద పండితులు,ఆలయ సిబ్బంది, బజంత్రీలు శాలివాహనులు, ఏడు వాటాల టముకులవారు పాల్గొన్నారు.

## పవిత్ర హజ్ యాత్ర పూర్తి చేసుకుని బెంగళూరు చేరుకున్న ఏపీ హాజీలు

విజయవాడ, జూన్ 29,: పవిత్ర హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని సౌదీ అరేబియా నుంచి తిరిగి వచ్చిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హాజీలు సోమవారం బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి సురక్షితంగా చేరుకున్నారు.శ్రీ సత్యసాయి, అనంతపురం, అన్నమయ్య, తిరుపతి, మదనపల్లె, పలమనేరు ప్రాంతాలకు చెందిన హాజీల రాక సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.హాజీలు పవిత్ర హజ్ యాత్రను క్షేమంగా పూర్తి చేసి స్వదేశానికి చేరుకోవడం సంతోషకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాజీలందరికీ అల్లాహ్ మంచి ఆరోగ్యం, సుఖశాంతులు, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రార్థించారు.అలాగే హజ్ యాత్ర విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన భారత ప్రభుత్వం, సౌదీ అరేబియా ప్రభుత్వం, భారత హజ్ మిషన్ అధికారులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ అధికారులు, సంబంధిత సిబ్బందికి షేక్ హసన్ భాషా కృతజ్ఞతలు తెలిపారు.

## డీకేపల్లిలో ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహణ

కుప్పం: జూన్ 29 : కుప్పం పట్టణ పరిధిలోని డీకేపల్లి ప్రాంతంలో సోమవారం క్లస్టర్ ఇన్‌చార్జి కన్నన్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటరు వివరాల సవరణ, ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు అయ్యేలా అవసరమైన సమాచారాన్ని సేకరించారు. కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాల్సిన వారు, వివరాల్లో మార్పులు చేయించుకోవాల్సిన వారు, చిరునామా మార్పు, ఇతర సవరణలపై ప్రజలకు అవగాహన కల్పించారు. క్లస్టర్ ఇన్‌చార్జి కన్నన్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. అవసరమైన పత్రాలను సంబంధిత అధికారులకు అందజేసి తమ ఓటరు వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మణి, నభి, బాబు, బూత్ స్థాయి సిబ్బంది, పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా గ్రంధి రవితేజ జన్మదిన వేడుకలు..

భీమవరం జూన్ 29 .: భీమవరం మాజీ శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తనయుడు రవితేజ జన్మదినోత్సవం వేడుకలు భీమవరం మెంటే వారి తోట బైపాస్ రోడ్డులోని వారి నివాసం వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అభిమానుల సమక్షంలో రవితేజ కేక్ ని కట్ చేశారు. బిల్డర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు గన్నాబత్తుల శ్రీనివాస్, సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయిలు రవితేజను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రవితేజ భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## సి.ఆర్ మీడియా అకాడమీ ఆంధ్ర ప్రదేశ్ వారు నిర్వహించిన పునశ్చరణ శిక్షణా తరగతుల కార్యక్రమంలో భాగంగా

### పాలకొల్లు శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు.

పాలకొల్లు జూన్ 29.: సి.ఆర్ మీడియా అకాడమీ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ గారు మరియు ఐజేయు, ఏపీయూడబ్ల్యూజే జాతీయ కార్యవర్గ సభ్యులు డి సోమసుందర్ గారు చేతుల మీదుగా శిక్షణ పాల్గొన్న పత్రాన్ని అందుకోవడం జరిగింది. పాలకొల్లు సూర్య రిపోర్టర్ పులపర్తి నరసింహారావు(నాని)

## ప గో జిల్లా....తణుకు..నీట్ పేపర్ లీకేజి విషయంలో బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని

తణుకు జూన్ 29. : ఈ పరీక్ష వ్రాసి దేశవ్యాప్తంగా దాదాపు 20 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని దీనికి సమాధానం చెప్పాలని , ఎన్ టి ఎ ను రద్దు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారానికై దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద గత తొమ్మిది రోజుల నుండి విద్యార్థి సంఘాలు సిజేపి పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరహార దీక్షలకు మద్దతుగా, ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏ ఐ యస్ ఏ) ఆధ్వర్యంలో సోమవారం తణుకులో ఒకరోజు రిలే దీక్ష నిర్వహించడం జరిగింది ఈ దీక్షలను అడ్వకేట్ ధనాల అప్పారావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఐసా రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి అప్పలస్వామి ఈ దీక్షను ఉద్దేశిస్తూ మాట్లాడినారు ఈ కార్యక్రమంలో ఐసా నాయకులు యు మురళి , పట్టణ అధ్యక్షులు ఎం మనోజ్ , ఎస్ దినేష్, సిహెచ్ జగదీష్, టి వరుణ్ వికాస్, వి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలోని ప్రతి రైతు ఏపీఏఐఎంఎస్ 2.0లో పంట నమోదు చేసుకోవాలి

### రైతులకు వేగవంతమైన, పారదర్శక సేవలే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: జూన29. : జిల్లాలోని రైతులు ఖరీఫ్--2025 సీజన్ నుంచి వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న ఏపీఏఐఎంఎస్ 2.0 (ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ దిశగా తీసుకెళ్తూ రైతులకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు ఏపీఏఐఎంఎస్ 2.0ను అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఏపీఏఐఎంఎస్ 2.0లో నమోదు చేయించుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాల అమలు, ఇన్‌పుట్ సబ్సిడీలు, పంటల వివరాల ధృవీకరణ, పంటల కొనుగోలు, అలాగే పంటలకు సంబంధించిన ఇతర సేవలను సులభంగా పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఏపీఏఐఎంఎస్ 2.0 ద్వారా రైతులకు పలు ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. రైతులు నమోదు చేసిన పంట వివరాల ఆధారంగా పంటలకు సంబంధించిన వ్యక్తిగత సూచనలు, చీడపీడలు, వ్యాధులపై ముందస్తు హెచ్చరికలు, తక్షణ నివారణ చర్యలకు సంబంధించిన సమాచారం మొబైల్ సందేశాల రూపంలో అందుతుందని వివరించారు. అలాగే పంట నమోదు ప్రక్రియ వేగవంతంగా, పారదర్శకంగా జరుగుతుందని, ఇన్‌పుట్ సబ్సిడీలు మరియు ఇతర ప్రభుత్వ పథకాల అమలులో ఖచ్చితత్వం పెరుగుతుందని తెలిపారు. రైతులు పలుమార్లు పత్రాలు సమర్పించాల్సిన అవసరం తగ్గి, ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని చెప్పారు. భూ యజమానులతో పాటు అర్హత కలిగిన కౌలు రైతులు కూడా నిర్దేశిత విధానంలో ఏపీఏఐఎంఎస్ 2.0లో నమోదు చేసుకుని ప్రభుత్వ ప్రయోజనాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రతి రైతు తప్పనిసరిగా సమీప రైతు సేవా కేంద్రం లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించి తమ పంట వివరాలను ఏపీఏఐఎంఎస్ 2.0లో నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. రైతులు నమోదు చేసిన వివరాలు ప్రభుత్వ సేవలను వేగంగా, పారదర్శకంగా అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జిల్లాలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధునిక డిజిటల్ వ్యవసాయ సేవల ద్వారా ప్రభుత్వ ప్రయోజనాలను పొందాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విజ్ఞప్తి చేశారు.

# స్మార్ట్‌గా స్వర్ణాంధ్ర దిశగా సాగు..!

### ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

### ప్రకృతి సేద్యంతో రైతులకు సుస్థిర ఆదాయం

### మట్టికి, మనిషి ఆరోగ్యానికీ, పర్యావరణానికీ ఎంతో మేలు

### విచ్చలవిడిగా రసాయన ఎరువులను వినియోగించొద్దు

### 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి జూన్ 29 : ఆధునిక సాంకేతికతతో స్మార్ట్ సాగు విధానాలతో ప్రకృతి వ్యవసాయం వల్ల మన పర్యావరణానికి, సుస్థిర ఆదాయం పొందేందుకు వీలవుతుందని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ అన్నారు. సోమవారం




జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వత్సవాయి మండలం, కన్నెవీడు గ్రామంలో జిల్లాస్థాయి ఏరువాక పౌర్ణమి కార్యక్రమం జరిగింది.

వ్యవసాయ పనులు ప్రారంభమయ్యే శుభతరుణంలో లంకా దినకర్‌తో పాటు కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తదితరులు అన్నదాతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లంకా దినకర్ మాట్లాడుతూ విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించడం వల్ల మట్టి సారం తగ్గిపోవడంతో పాటు మనిషి ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. విదేశాలకు మనం ఎగుమతి చేసే వివిధ వ్యవసాయ ఉత్పత్తులు తిరస్కరణకు గురై తిరిగి వెనక్కు రావడానికి కారణం విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందులు వాడటమేనని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం వల్ల అన్నదాతలకు మంచి ఆదాయం చేకూరుతుందని.. మిర్చినే తీసుకుంటే ఎరువులతో సాగుచేసే మిర్చికి రూ. 25 వేల వరకు ఆదాయం వస్తే ప్రకృతి సేద్యంతో ఉత్పత్తయ్యే మిర్చికి రూ. 50 వేల వరకు ఆదాయం వస్తోందన్నారు. ఖర్చు ఎక్కువ, దిగుబడి తక్కువ వంటి అపోహలు వీడి ప్రతిరైతూ సేంద్రియ సాగు దిశగా వెళ్లాలని సూచించారు. అన్నదాతల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని.. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులకు పెట్టుబడి సాయంకోసం ఉపయోగించుకొని మంచి ఆదాయాలు పొందాలని లంకా దినకర్ సూచించారు.

### హైటెక్ సాగుతో రైతే రాజు: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వ్యవసాయ డ్రోన్లు, స్మార్ట్ ఉపకరణాలు, ప్రత్యేక యాప్‌లు ఇలా సాంకేతికతను ఉపయోగించుకుంటూ అన్నదాతలు మంచి దిగుబడులు, ఆదాయాలు పొందాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. అందుబాటులో ఉన్న భూమిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యకర వ్యవసాయ ఉత్పత్తులను పొందడం ద్వారా స్వర్ణాంధ్రకు, భావితరాలకు మంచిదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయా భివృద్ధి, సాంకేతిక సేవలను రైతులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఏపీ ఎయిమ్స్ (ఏపీ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని.. ఈ యాప్ ద్వారా సమగ్ర వ్యవసాయ సాంకేతిక సమాచారం రైతుల మొబైల్ ఫోన్లలోనే సులభంగా అందుబాటులోకి వచ్చిందని వివరించారు. పంటల సాగు విధానాలు, పంటల నిర్వహణ, వాతావరణ సమాచారం, వ్యవసాయ సలహాలు, ప్రభుత్వ పథకాల వివరాలు, వ్యవసాయ శాఖ సేవలు తదితర అంశాలను రైతులు ఒకే వేదికపై పొందవచ్చన్నారు. ఏ పంటకు ఎంత ఎరువు వాడాలో అంతే వినియోగించాలని.. అదేవిధంగా నానో ఎరువుల వినియోగం వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

### అన్నదాత సంక్షేమానికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్


రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కృషిచేస్తోందని, రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ అన్నారు. పల్లెల్లో అనుబంధాలు, సాగుతో వచ్చే సంతృప్తి మరెక్కడా ఉండదన్నారు. సేంద్రియ వ్యవసాయం, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం,



ప్రభుత్వ పథకాలు, మార్కెట్ సమాచారం, వ్యవసాయ సలహాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎం.సీతమ్మ, పీఏసీఎస్ కన్నెవీడు ప్రెసిడెంట్ కె.శంకరరావు, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, పశుసంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, స్థానిక పెద్దలు వడ్లమూడి రాంబాబు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పెద్దఎత్తున రైతులు పాల్గొన్నారు.

# "పేద విద్యార్థులకు ఉన్నత విద్య ఎండమావేనా"..

### విద్యా సామాజిక విశ్లేషకులు యం. యస్. రెడ్డి



విజయవాడ, జూన్ 29,: పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థుల చదువులు ప్రస్తుత కాలంలో ఎన్నో ఆశలు, ఆవేదనలు, ఆటంకాలు మధ్య సాగుతుంది. ఉన్నత విద్య, సాంకేతిక విద్య ద్వారా ఆర్థికంగా ఎదగాలనేది వీరి ప్రధాన లక్ష్యం. ఈ వర్గాల చదువుల స్థితిగతులు, సమస్యలు , అవకాశాల గురించి ముఖ్య అంశాలు ఆర్థిక భారం: ఉన్నత విద్య, ముఖ్యంగా ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి ఉన్నత వృత్తి విద్యా కోర్సుల ఫీజులు, హాస్టల్ ఖర్చులు పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెనుభారంగా మారాయి. అప్పులు చేసి లేదా కొన్నిసార్లు ఆస్తులు అమ్మి చదివించ వలసిన పరిస్థితులు ఎదురవుతున్నాయి.ఫీజు రీయింబర్స్ మెంట్ పాత్ర: గతంలో ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం లక్షలాది పేద మధ్యతరగతి కుటుంబాలకు వరంలా మారి ఇంజినీరింగ్, వైద్య విద్య చదివే అవకాశం కల్పించింది. సామాజికంగా విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. అయితే ప్రస్తుతం ఇందులో మార్పులు చేర్పులు, నిధుల కొరత వల్ల ఆందోళన నెలకొంది.నిరుద్యోగం : చదువు పూర్తయినా సరైన ఉద్యోగాలు దొరక్క పోవడం,ఉపాధి అవకాశాలు లేకపోవడం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఖర్చుల వల్ల చాలా పేద , మధ్యతరగతి కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి పేదరికంలోకి జారిపోతున్నాయిఉన్నత విద్యా సంస్థలు పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించడానికి ముందుకు రావడం వల్ల 2021-22 లో ఈ సంస్థల్లో చేరిన విద్యార్థులలో 48.2 శాతం మంది అమ్మాయిలే కావడం విశేషం, మౌలిక సదుపాయాల కొరత: చాలా ప్రభుత్వ విద్యా సంస్థల్లో అధ్యాపకుల కొరత ( ప్రతి 30 మందికి ఒకరు) , హాస్టల్లో సరైన, మెరుగైన వసతులు లేకపోవడం పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు.ప్రభుత్వ చర్యలు .. పరిష్కారాలు : విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 25% సీట్లు పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచితంగా కేటాయింపుపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. ఫీజు రీయింబర్స్ మెంట్ ద్వారా ఉన్నత విద్యను అందించటానికి ప్రభుత్వాలు కృషి చేయాలి.ఆర్థికంగా వెనుకబాటుతనం అనేది అనేక పరస్పర సంబంధిత అవరోధాలను సృష్టిస్తుంది. ఇవి సరియైన పోషకాహారం, నివాస అస్థిరతను ఎదుర్కొంటున్న విద్యార్థులు ఒక విద్యా సంవత్సరంలో చాలాసార్లు మారటం వల్ల బోధనలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రవాణా సౌకర్యాలు సమస్యల వలన పాఠశాల అనంతర విజ్ఞానాభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలుగుతోంది.2019 లో జరిగిన ఒక అధ్యయనంలో సంపన్న వర్గాల వారితో పోలిస్తే పేదరికంలో పెరిగే పిల్లల పనితీరులో ముఖ్యంగా భాషాభివృద్ధి మరియు సాంకేతిక పరిజ్ఞానంలో తేడాలు ఉన్నాయని గుర్తించారు,తక్కువ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు , సదుపాయాలు లేని పాఠశాలలు లక్షలాది మంది పిల్లలకు విద్యాబోధన పరిమితం అవుతుంది, బలహీన వర్గాల తల్లిదండ్రులు, పిల్లలతో నేరుగా సంప్రదింపులు జరుపుతూ విద్యార్థుల ఆకాంక్షలను, ప్రమాణాలను పెంపొందించడానికి , ప్రోత్సహించడానికి విద్యావేత్తలు ప్రణాళికలు రూపొందించాలి. ఈ సంక్లిష్ట పరిస్థితులను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. పాఠ్య ప్రణాళిక రూపకల్పన, విద్యా విధానం మరియు బోధనా శిక్షణలో ఉన్నత స్థాయి కోర్సులు ద్వారా, అధిక పేదరికం ఉన్న వర్గాలకు సేవలందించే సంస్థలో పని చేయడానికి ఆసక్తి ఉన్న విశ్రాంత విద్యావేత్తలు ముందుకు రావాలి.

# ప్రభుత్వానికి - ప్రజలకు మధ్య వారధి మీడియా...

### జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్




జగిత్యాల జిల్లా ,జూన్ 29, : ప్రజలకు ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేరవేయడంలో మీడియా కీలకమైన వారధిగా పనిచేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.సోమవారం జగిత్యాల కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు 2026-28 సంవత్సరమునకు గాను అక్రిడిటేషన్ నూతన అక్రిడేషన్ కార్డులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా పౌర సంబంధాల అధికారి వి. శ్రీధర్, విలేకరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాలుగో స్థంభమని, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. వాస్తవాలను నిష్పాక్షికంగా ప్రజలకు అందిస్తూ సమాజాభివృద్ధికి జర్నలిస్టులు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, వారి సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. అక్రిడిటేషన్ కార్డులు జర్నలిస్టుల విధి నిర్వహణలో ఎంతో ఉపయోగ పడతాయని, బాధ్యతాయుతమైన వార్తలతో ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచాలని కోరారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వానికి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా వారధిగా నిలుస్తోందన్నారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు వేగంగా, పారదర్శకంగా చేరవేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని అన్నారు. జర్నలిస్టులు వాస్తవాలను ధృవీకరించి బాధ్యతాయుతమైన వార్తలను అందించాలని సూచించారు. జిల్లా యంత్రాంగం తరఫున మీడియాకు ఎల్లప్పుడూ అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేశారు.

## చిన్నారుల సంపూర్ణ ఆరోగ్య రక్షణే పరమావధి

విజయరాయి పిహెచ్‌సిలో స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్



ఏలూరు జిల్లా ,పెదవేగి ,జూన్ 29 'నిండైన జీవితానికి రెండే చుక్కలు' నినాదంతో చిన్నారులకు పోలియో చుక్కలు పంపిణీలో పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్..– ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని చిన్నారుల తల్లిదండ్రులకు, సంరక్షకులకు ఎమ్మెల్యే చింతమనేని పిలుపు.విజయరాయి (పెదవేగి), జూన్ భావి భారత పౌరులైన చిన్నారుల ఆరోగ్య భద్రతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గంలో ప్రతి బిడ్డకూ సురక్షితమైన భవిష్యత్తును అందించడానికి తాము కట్టుబడి ఉన్నామని దెందులూరు శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. "నిండైన జీవితానికి రెండే పోలియో చుక్కలు" అనే నినాదంతో దేశవ్యాప్తంగా చేపట్టిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెదవేగి మండలం విజయరాయి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి ) లో జరిగిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.



ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ కి స్థానిక కూటమి నాయకులు మెడికల్ అధికారుల ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛలను అందించి ఘన స్వాగతం పలికారు..ఈ సందర్భంగా కేంద్రంలో ఉన్న చిన్నారులను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఎంతో ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని, తన చేతులతో స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఒక ప్రజాప్రతినిధిగా ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచే ఆయన.. పసిపిల్లల పట్ల చూపిన ప్రేమ, వాత్సల్యం అక్కడ ఉన్న తల్లులను, ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.పోలియో రహిత దెందులూరు మన లక్ష్యం – ఎమ్మెల్యే శ్రీ చింతమనేని:అనంతరం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ.. ఐదేళ్ల లోపు వయసున్న ప్రతి చిన్నారికీ పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల, సంరక్షకుల కనీస బాధ్యత అన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క బిడ్డ కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయించామన్నారు. వైద్యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో ప్రతి పల్లెకూ ఈ సేవలను చేరవేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్, ఎంపిడిఓ నాగేంద్ర, వైద్యాధికారులు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ మల్లికార్జున్ సహా పలువురు కూటమి నాయకులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి హాస్పటల్ బిల్స్ నిమిత్తం మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు





ఏలూరు జిల్లా ,కైకలూరు ,జూన్ 29 ఈరోజు ఉదయం గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ వరహాపట్నం గ్రామములో తమ నివాసం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి హాస్పటల్ బిల్స్ నిమిత్తం మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**లబ్దిదారుల పేర్లు:**

వరహాపట్నం గ్రామస్థులు నంగెడ్డ మస్తాని కి రూ. 7,94,533/–కైకలూరు గ్రామస్థులు ఖ సత్యనారాయణ కి రూ. 1,62,846/–పేరూరు గ్రామస్థులు కుంభం గంగాధరరావు కి రూ. 74,670/–శృంగవరప్పాడు గ్రామస్థులు ఘంటసాల విజయ నిర్మల కి రూ. 65,000/–భైరవపట్నం గ్రామస్థులు బోలోమ్ నాగేశ్వరమ్మ కి రూ. 57,000/–పందిరిపల్లిగూడెం గ్రామస్థులు బలే వెంకట సుబ్బలక్ష్మి కి రూ. 49,584/–చిన్న తాడినాడ గ్రామస్థులు కొల్లాటి లక్ష్మి దుర్గ కి రూ. 43,580/–లోకుమూడి గ్రామస్థులు సదర్ల సాహితి కి రూ. 41,288/–చింతపాడు గ్రామస్థులు రాయపాటి లలిత దుర్గ కి రూ. 37,205/–ఊటుకూరు గ్రామస్థులు కుర్మా పుష్పలత కి రూ. 34,919/–ముదినేపల్లి గ్రామస్థులు ఉప్పాల రాంబాబు దుర్గ కి రూ. 26,218/–లింగాల గ్రామస్థులు పెరుమాళ్ళ వెంకట నాగలక్ష్మి కి రూ. 25,920/– 12 లబ్దిదారులకు గాను రూ. 14,12,763/– లు మంజూరైనవి.

## శ్రీకాళహస్తి వన్ టౌన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్



శ్రీకాళహస్తి నియోజకవర్గం, (29.06.2026):శ్రీకాళహస్తి వన్ టౌన్ సిఐగా వెంకటేష్ నేడు బాధ్యతలు స్వీకరించారు. గతంలో శ్రీకాళహస్తి రూరల్ ఎస్సైగా సమర్థవంతంగా విధులు నిర్వహించిన ఆయన, మండల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసారు. ఇటీవలే సిఐగా పదోన్నతి పొంది శ్రీకాళహస్తి వన్ టౌన్ సిఐగా నేడు బాధ్యతలు స్వీకరించారు. సిఐ వెంకటేష్ కి ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ పేపర్ తరపున హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తూ... ఆయన విధులు సమర్ధవంతంగా నిర్వహించి, మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షితున్నాము.

# జంగారెడ్డిగూడెం మమత హాస్పిటల్ లో వైద్యం పొందుతున్నా రజిత



ఏలూరు జిల్లా ,జంగారెడ్డిగూడెం ,జూన్ 29అసలు ఆత్మహత్యాయత్నం చేసుకోవడానికి కారకులు ఎవరు.ఉండి మండలం వీధి నవీన్ తరపు బంధువులు, కెవిపిఎస్ నాయకుల వేధింపుల వల్లే ఆత్మహత్యకు పాల్పడ్డాను: వీధి నవీన్ కుమార్ భార్య రజిత.రజిత సూసైడ్ చేసుకోవడానికి అసలు కారణం ఏమిటి అసలు రజిత ఏం చెప్తుందో చూద్దాం.భర్త తరపు బంధువులు, కెవిపిఎస్ నాయకుల వేధింపుల వల్లే ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు ఉండి మండలం పాందువ్వ గ్రామానికి చెందిన వీధి నవీన్ కుమార్ భార్య రజిత పేర్కొన్నారు. పెళ్లయినప్పటి నుంచి కట్నం సరిపోలేదని నవీన్ తల్లి బుజ్జి, మేనమామ రవికుమార్ అతని భార్య కుమారి వారి కొడుకు క్రాంతి కుమార్ లు తనను తరచూ వేధిస్తూ ఉండేవారని పేర్కొంది. భర్త నవీన్ కు మోటార్ సైకిల్ కొనివ్వాలని తరచూ వేధిస్తుండడంతో నా పుట్టింటి వారు పెట్టిన చెవిలీలు అమ్మి డబ్బు ఇవ్వగా అవి కూడా సరిపోలేదని ఇంకా డబ్బు కావాలని వేధించేవారని వివరించింది. విషయం తన తల్లికి ఫోన్ చేసి నవీన్ ఎకౌంటుకు 20000 ఫోన్ పే చేయాలని కోరగా , ఫోన్ పే చేసిందన్నారు .దాంతో నవీన్ కుమార్ మోటార్ సైకిల్ కొనుక్కున్నాడని రజిత వివరించింది.సుమారు రెండు నెలల క్రితం నవీన్, నవీన్ తల్లి బుజ్జి అతని మేనమామ అతని భార్య వారి కొడుకు క్రాంతి కుమార్ ఇంట్లో వస్తువులు ఏమీ లేవని మళ్లీ వేధించడంతో తన తల్లి గత్యంతరం లేక నా కాపురం బాగుకోసం ఇంటి సామాగ్రి. మంచం, దివాన్ కాట్, బీరువా, డ్రెస్సింగ్ టేబుల్ మరికొన్ని సామాగ్రి కొని పంపించినట్లు వివరించింది. భర్త నవీన్ కుమార్ కు లక్ష్మీ ప్రసన్న, అతని వదిన దుర్గతో గల అక్రమ సంబంధాల గురించి, పేకాటలు ఎక్కువగా ఆడుతున్నాడనే భర్తను నిలదీయగా ఇద్దరి మధ్య గొడవలు జరిగితే నవీన్ పురుగుమందు తాగడంతో అతనిని చికిత్స నిమిత్తం హాస్పిటల్ లో జాయిన్ చేశారని .భర్తను చూడటానికి హాస్పిటల్ కి వెళ్తే నవీన్ మేనమామ రవికుమార్. వాళ్ల అబ్బాయి క్రాంతి కుమార్ లు తనను లేనిపోని మాటలు అని చూడటానికి హాస్పిటల్ లోకి వెళ్లనీయలేదని వివరించింది.దీంతో నవీన్ ది 12.05.2026 వ తేదీ రాత్రి చనిపోయాడని పేర్కొంది. భర్త చనిపోయిన తర్వాత నవీన్ చూడడానికి వెళ్తే మాదాసు రవికుమార్ అతని భార్య కుమారి అతని కుమారుడు క్రాంతికుమార్ బంధువులు సరిపల్లి జాన్ మోజేష్ లు నీవల్లే నవీన్ చనిపోయాడని అక్కడకు రానీయలేదన్నారు. వీరంతా అనేకసార్లు నవీన్ నీవల్ల చనిపోయాడని నీ మీద కేసులు పెడతామని బెదిరించే వారిని వివరించింది. భర్త చనిపోయిన బాధలోఉంటే ఇష్టం వచ్చినట్టు వారంతా వేధిస్తుండడంతో కృంగిపోయానని రజిత వివరించింది.భర్త శవాన్ని ది 14-05-2026 తేదీన అంత్యక్రియలు చేయడానికి ముందు జరిగిన ప్రార్థన కార్యక్రమంలో నవీన్ కు "ఒక వేశ్యతో పెళ్లి అయిందని చివరికి ఆమె చంపేసింది" అని మాట్లాడి అందరిలో అవహేళన చేశారనీ రజిత వివరించింది. ఆ తర్వాత రోజు నుంచి కెవిపిఎస్ పార్టీకి చెందిన క్రాంతి కుమార్, నవీన్ తల్లి బుజ్జి, మేనమామ రవికుమార్, అతని భార్య కుమారి, వారి కొడుకు క్రాంతి కుమార్ , వీళ్ళకి బంధువులైన ఏలూరుకు చెందిన సరిపల్లి జాన్ మోజేష్ లు అనేకసార్లు నన్ను, నవీన్ చావుకి నువ్వే కారణం అంటూ మాకు 10,00,00/(10 లక్షల రూపాయలు ) ఇవ్వాలంటూ డిమాండ్ చేశారని పేర్కొంది. లేకపోతే మీపై పోలీసు కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని భయపెట్టారని రజిత వివరించింది.ది 26-06-2026 వ తేదీన కెవిపిఎస్ పార్టీకి చెందిన క్రాంతి కుమార్ , నవీన్ తల్లి బుజ్జి మాదాసు రవికుమార్ వారి బంధువులు కలిసి విజయవాడ వెళ్లి అందరికీ తెలిసే విధంగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టి వైరల్ చేస్తున్నారనీ,ఇది చూసిన తాను చస్తే గాని వీరంతా సంతోషంగా ఉండరని నిర్ణయానికి వచ్చానన్నారు. టీ నర్సాపురం మండలం మా అమ్మగారి ఇంటిలో పురుగుమందును వాటర్ లో కలుపుకుని తాగాననీ, తర్వాత జంగారెడ్డిగూడెం హాస్పిటల్ లో జాయిన్ చేశారని వివరించింది. ఈ విషయమై పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు ప్రారంభించారు.

## కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులకు పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ తనిఖీలు నిర్వహించాలి

– రవాణా అధికారి కరుణాసాగర్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం




హిందూపురం జూన్ 29(ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్.ప్రైవేట్ స్కూల్ బస్సులను పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ తనిఖీలు నిర్వహించాలి.విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలకు చెందిన అన్ని స్కూల్ బస్సులపై రవాణా శాఖ అధికారులు క్రమం తప్పకుండా ఫిట్‌నెస్ తనిఖీలు నిర్వహించాలి. బ్రేకులు, టైర్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు అత్యవసర ద్వారాలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, సీసీ కెమెరాలు తదితర భద్రతా ప్రమాణాలు సక్రమంగా ఉన్నాయా లేదా అనే విషయాలను పరిశీలించి.అలాగే, స్కూల్ బస్సుల్లో సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలించడం వల్ల ప్రమాదాల సమయంలో తీవ్ర ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉంది. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇటువంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న బస్సులపై జరిమానాలు విధించడంతో పాటు,అవసరమైతే వాటి అనుమతులను సైతం రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుడదామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి డి ఎస్ యు నాయకులు నాగేంద్ర అనుదీప్ లక్ష్మీపతి నందీష్ యశ్వంత్ అభివర్ధన్ పాల్గొనడం జరిగింది.

## సహకార వారోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటిన తంగేళ్లపాలెం పీఏసీఎస్




శ్రీకాళహస్తి నియోజకవర్గం, (29.06.2026):సహకార వారోత్సవాల్లో భాగంగా సహకారం ద్వారా సమృద్ధినినాదంతో శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తిరుపతి జిల్లా సహకార శాఖ ఆదేశాల మేరకు సంఘ కార్యాలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం చేపట్టారు. సంఘ అధ్యక్షులు బీమాల భాస్కర్ ముదిరాజ్, సహకార శాఖ అధికారి, సంఘ సీఈవో పి.చిరంజీవిరెడ్డి, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు బాలసుబ్రమణ్యం సంయుక్తంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉద్యోగులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని పలు రకాల మొక్కలను నాటారు. హరితహారం పెంపునకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సంఘ అధ్యక్షులు భాస్కర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. సహకార సంఘాలు కేవలం ఆర్థిక సేవలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యత కలిగిన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని సీఈవో చిరంజీవిరెడ్డి తెలిపారు. సహకార రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు బాలసుబ్రమణ్యం, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అమిలినేని జేబులోకే బెల్ట్ షాపుల అక్రమ వసూళ్లు - మాజీ ఎంపీ రంగయ్య

నియోజకవర్గంలో 372 బెల్ట్ షాపులతో అక్రమ దోపిడీ..

ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం అందజేత





కళ్యాణదుర్గంప్రతినిధి బి గోవిందు జూన్ 29కళ్యాణదుర్గం నియోజకవర్గంలో బెల్ట్ షాపుల పేరుతో సాగుతున్న అక్రమ అదనపు వసూళ్లను తక్షణమే అరికట్టాలని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త రంగయ్య డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో సాగుతున్న ఈ అక్రమ దోపిడీని నిరసిస్తూ వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలిసి ఆయన కళ్యాణదుర్గం ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ రంగయ్య మాట్లాడుతూ.కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అధికార పార్టీ అండతో మద్యం దోపిడీ పతాక స్థాయికి చేరిందని మండిపడ్డారు. నియోజకవర్గవ్యాప్తంగా మొత్తం 372 బెల్టు షాపులను ఏర్పాటు చేసి, మద్యపాన ప్రియుల నుండి అక్రమంగా అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ బెల్ట్ షాపుల ద్వారా వస్తున్న అక్రమ వసూళ్లన్నీ నేరుగా ఎమ్మెల్యే అమిలినేని జేబుల్లోకే వెళ్తున్నాయని రంగయ్య తీవ్ర ఆరోపణలు చేశారు.అధికార బలాన్ని వాడుకుంటూ నియోజకవర్గంలో సమాంతర మద్యం సామ్రాజ్యాన్ని నడుపుతున్నారని, ఈ అక్రమ దోపిడీపై ఎక్సైజ్ అధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బెల్టు షాపులలో అక్రమ వసూళ్లు అరికట్టకుంటే వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు దొడగట్ట నారాయణ, ములకనూరు తిమ్మరాయుడు, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతరెడ్డి, ఐదు మండలాల కన్వీనర్లు,జెడ్పీటీసీలు,ఎంపీపీలు మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## తుగ్గలి మండలంలో ఉప్పర్లపల్లి , మారెళ్ల సొసైటీల్లో సహకార జెండా ఆవిష్కరణ - వారోత్సవాలు ప్రారంభం





తుగ్గలి: జూన్ 29మండల పరిధిలోని ఉప్పర్లపల్లి , మారెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో 2026 సహకార వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జూన్ 29 నుంచి జూలై 7 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నారు వారు తెలిపారు. సోమవారం ఉప్పర్లపల్లి సొసైటీ జొన్నగిరి కార్యాలయంలో సీఈఓ గిడ్డయ్య సహకార జెండాను ఆవిష్కరించి వారోత్సవాలను ప్రారంభించారు. అదేవిధంగా మారెళ్ల అశోక్ పీఏసీఎస్ కార్యాలయంలో సీఈవో మనోహర్ నాయుడు, జెండా ఎగురవేశారు. సహకార శాఖ ఏర్పడి 5 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ కార్యక్రమాలు చేపట్టారు.ఈ వారోత్సవాల ద్వారా రైతులకు వ్యవసాయ రుణాలు, పంట బీమా, ప్రభుత్వ పథకాలు, సహకార సంఘాల సేవలపై అవగాహన కల్పించనున్నారు. రచ్చబండ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో రైతుల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉప్పర్లపల్లి సొసైటీ కార్యాలయం సిబ్బంది, రైతులు, మారెళ్లలో సెక్రటరీ మధుసూదన్ నాయుడు, డైరెక్టర్లు రాంపల్లి శ్రీనివాసులు, బొందిమడుగుల మోహన్ యాదవ్, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. సహకార సంఘాల అభివృద్ధికి సభ్యులు, రైతులు సహకరించాలని కోరారు.

## మధిర సభ రద్దు..
## 'రైతు భరోసా'పై రేవంత్ సర్కార్ క్లారిటీ



హైదరాబాద్: భారీ వర్షాల కారణంగా ఖమ్మం జిల్లా మధిరలో నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభను తెలంగాణ ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో రైతు భరోసా నిధుల విడుదల ఉండదా? అనే ఆందోళనలు రైతుల్లో వ్యక్తమైంది. అయితే.. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో సభా వేదికను హైదరాబాద్‌కు మార్చినట్లు ప్రభుత్వ వర్గాలు ఓ క్లారిటీ ఇచ్చాయి. మొదట మధిరలో భారీ బహిరంగ సభ నిర్వహించి, రైతుల సమక్షంలో రైతు భరోసా పథకం నిధులు విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది. అయితే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, మధిర పరిసరాల్లో కూడా ప్రతికూల వాతావరణం నెలకొనడం.. సభా ప్రాంగణంలో మోకాల లోతు నీరు చేరడంతో.. చివరి నిమిషంలో సభను రద్దు చేసింది. దీంతో జూన్ 30 సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో రైతు ఆశీర్వాద సభ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు, రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నారు. సభా వేదిక మారినప్పటికీ రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ఎలాంటి మార్పు లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. రైతులకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే నిధులు జమయ్యేలా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. వర్షాల కారణంగా ప్రజలకు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకే మధిర సభను రద్దు చేసి హైదరాబాద్‌లో ఇండోర్ వేదికను ఎంపిక చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## రాష్ట్రంలో అరు నెలల్లోపే అసెంబ్లీ ఎన్నికలు..
## సిద్ధంగా ఉండాలని డీఎంకే శ్రేణులకు ఎంకే స్టాలిన్ పిలుపు..!



**న్యూఢిల్లీ,:** తమిళనాడు లో రాజకీయ పరిణామాలు వేగంగా మారే అవకాశం ఉందని డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ అన్నారు. మరో ఐదేళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేదని, మూడు నెలలు లేదా ఆరు నెలల్లో ఎన్నికలు రావొచ్చని పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశారు. ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. చెన్నై లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాజీ మంత్రి బెంజమిన్‌తో పాటు పలువురు ఏఐఏడీఎంకే నేతలు, కార్యకర్తలు డీఎంకేలో చేరారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న టీవీకే ప్రభుత్వానికి సొంతంగా మెజారిటీ లేదన్నారు. 118 సీట్ల మెజారిటీ అవసరం కాగా ఆ పార్టీకి 108 స్థానాలే వచ్చాయని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇతర పార్టీల మద్దతుతోనే కొనసాగుతోందన్నారు. ఇటీవల వరకు డీఎంకే కూటమిలో ఉన్న కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతుతోనే ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. అలాంటి ప్రభుత్వం ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేమన్నారు. ఎప్పుడు కూలిపోతుందో తెలియదని వ్యాఖ్యానించారు.అందుకే పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని స్టాలిన్ సూచించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత కాకుండా ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పని ప్రారంభించాలని కోరారు. డీఎంకేను మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టీవీకే ప్రభుత్వంపై కూడా స్టాలిన్ విమర్శలు గుప్పించారు. గత నెల రోజులుగా రాష్ట్రంలో అభివృద్ధి మందగించిందన్నారు. పెట్టుబడిదారులు ఇతర రాష్ట్రాలకు వెళుతున్నారని అన్నారు. మహిళలపై నేరాలు, మాదకద్రవ్యాల కేసులు, దోపిడీలు, పెట్రోల్ బాంబు దాడులు, విద్యుత్ కోతలు పెరిగాయని విమర్శించారు. ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ కూడా ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు తమిళనాడులో ఉన్న సుపరిపాలన ఇప్పుడు కనిపించడం లేదన్నారు. ప్రజలు విద్యుత్, తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం పాలన కంటే ప్రచారంపైనే ఎక్కువ దృష్టి పెడుతోందని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలు సభలా కాకుండా సినిమా షూటింగ్‌లా మారిపోయాయని ఎద్దేవా చేశారు.

## అయోధ్య బార్ అసోసియేషన్ కీలక నిర్ణయం..
## నిందితుల తరపున వాదిస్తే 5 లక్షల ఫైన్



అయోధ్య: అయోధ్య రామాలయంలో విరాళాలను దుర్వినియోగం చేసిన కేసులో 8 మందిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే ఇవాళ అయోధ్య బార్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకున్నది. నిందితుల తరపున కేసును వాదించబోమని లాయర్ల సంఘం తీర్మానించింది. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాలికా ప్రసాద్ మిశ్రా మాట్లాడుతూ.. నిధుల చోరీ కేసులో నిందితులను తరపున ఎవరూ వాదించరు అని, ఒకవేళ వాదిస్తే వారికి 5 లక్షల జరిమానా విధించనున్నట్లు చెప్పారు. బార్ అసోసియేషన్ మరో నిర్ణయాన్ని కూడా తీసుకున్నది. రామాలయ జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్, సభ్యుడు అనిల్ మిశ్రా, గోపాల్ రావు.. తక్షణమే అయోధ్య విడిచి వెళ్లాలని డిమాండ్ చేసింది. మూడు రోజుల్లోగా అయోధ్య నుంచి వెళ్లిపోకుంటే, అప్పుడు సిటీని బ్లాక్ చేస్తామని, ఎవర్నీ లోపలికి రానివ్వకుండా చేస్తామని మిశ్రా తెలిపారు. అయితే ఈ ముగ్గురిలో ఏ ఒక్కరి పేరు కూడా ఎఫ్ఐఆర్‌లో నమోదు కాకపోవడం గమనార్హం. ఈ కేసులోని 8 మంది నిందితుల్లో అవినాశ్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్ కుష్ మిశ్రా, మనీశ్ కుమార్ యాదవ్, కరుణేశ్ పాండే, రామ్ శంకర్ మిశ్రా, సుభాష్ శ్రీవాత్సవ, రామశంకర్ ఉన్నారు. నిందితులు అందరూ క్యాష్ కౌంటింగ్, విలువైన వస్తువులను భద్రత పరిచే ఉద్యోగంలో ఉన్నారు. ఈ కేసులో సీబీఐ విచారణ చేపట్టాలని బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. సమగ్ర విచారణ కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్లనున్నట్లు ప్రసాద్ మిశ్రా తెలిపారు. చంపత్ రాయ్, అనిల్ మిశ్రా ప్రస్తుతం ట్రస్టుకు రాజీనామా చేశారు. దానిపై జూలై 7వ తేదీన నిర్ణయించనున్నారు.

## రికార్డు స్థాయిలో తిరుమలను దర్శించుకున్న భక్తులు



అమరావతి: తిరుమల లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు రికార్డు స్థాయి లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం ఒక్క రోజే 91,793 మంది శ్రీవారిని దర్శించుకున్నారని టీటీడీ అధికారులు వివరించారు. 31,221 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ .4.90 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. భక్తులు శిలాతోరణం వరకు క్యూలైన్‌లో నిలబడగా వీరికి 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని తెలిపారు 4.38 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయించగా 3.31 మంది అన్నప్రసాదం స్వీకరించారని వివరించారు.

# 15 ఏళ్ల డాలర్ బంధానికి ముగింపు!




ఒక దేశపు కరెన్సీ విలువను మరో దేశపు కరెన్సీతో స్థిరంగా అనుసంధానించి ఉంచడం.. ఆ తర్వాత ఆ బంధాన్ని తెంచుకోవడం సాధారణ నిర్ణయం కాదు. అలాంటి కీలక అడుగే ఇప్పుడు బొలీవియా వేసింది. 15 ఏళ్లుగా కొనసాగిన డాలర్ పెగ్ విధానానికి ముగింపు పలికింది. ఈ నిర్ణయం వెనుక ఉన్న బలమైన కారణం ఏంటి? డాలర్ పెగ్‌ను వదిలేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? ఈ మార్పు బొలీవియా ఆర్థిక వ్యవస్థను ఎలా ప్రభావితం చేయనుంది? పరిశీలిస్తే.. సాధారణంగా ఒక దేశ కరెన్సీ విలువ మార్కెట్లో డిమాండ్, సరఫరా ఆధారంగా మారుతూ ఉంటుంది. అయితే కొన్ని దేశాలు తమ కరెన్సీ విలువను అమెరికన్ డాలర్‌కు స్థిరంగా కట్టిపెడతాయి. దీనినే "డాలర్ పెగ్" అంటారు. బొలీవియా కూడా గత 15 ఏళ్లుగా తన కరెన్సీ అయిన "బొలివియానో" విలువను డాలర్‌తో స్థిరంగా కొనసాగించింది. మార్కెట్లో పరిస్థితులు ఎలా మారినా.. ఒక నిర్దిష్ట మారకపు రేటును ప్రభుత్వం కొనసాగిస్తూ వచ్చింది. ఇందుకోసం భారీ మొత్తంలో డాలర్ నిల్వలు అవసరమవుతాయి.

### సడన్‌గా ఎందుకు?..

ఇటీవలి కాలంలో బొలీవియా తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది. దేశ విదేశీ మారక నిల్వలు గణనీయంగా తగ్గిపోయాయి. ఇంధన దిగుమతులు, విదేశీ చెల్లింపుల కోసం అవసరమైన డాలర్లను సమకూర్చడం ప్రభుత్వానికి భారంగా మారింది. మరోవైపు మార్కెట్లో డాలర్ల కొరత తీవ్రమైంది. అధికారిక మారకపు రేటు ఒకలా ఉండగా, బ్లాక్ మార్కెట్లో డాలర్ ధర మరింత ఎక్కువగా పలుకుతోంది. దీంతో ప్రజలు అధికారిక బ్యాంకింగ్ వ్యవస్థపై నమ్మకం కోల్పోయి బ్లాక్ మార్కెట్ వైపు మొగ్గు చూపడం ప్రారంభించారు. ఈ పరిస్థితుల్లో పాత విధానాన్ని కొనసాగించడం సాధ్యం కాదని ప్రభుత్వం భావించింది.

### ఇకపై..

డాలర్ పెగ్ విధానాన్ని రద్దు చేయడంతో ఇకపై బొలీవియా కరెన్సీ విలువ మార్కెట్ పరిస్థితులను బట్టి నిర్ణయించబడుతుంది. అంటే డిమాండ్, సరఫరా ఆధారంగా కరెన్సీ విలువ పెరగవచ్చు లేదంటే తగ్గవచ్చు. ఈ నిర్ణయం తర్వాత బొలివియానో విలువ గణనీయంగా పడిపోయే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. అలాగే దీని ప్రభావంగా.. దిగుమతి వస్తువుల ధరలు పెరిగి ద్రవ్యోల్బణం అధికమయ్యే అవకాశం ఉంది. అయితే దీర్ఘకాలంలో కరెన్సీ నిజమైన మార్కెట్ విలువను ప్రతిబింబించడం వల్ల ఆర్థిక వ్యవస్థ మరింత పారదర్శకంగా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

మరికొన్ని దేశాలు..

బొలీవియా నిర్ణయం ప్రపంచానికి కొత్తేమీ కాదు. గతంలో అనేక దేశాలు డాలర్‌తో ఉన్న స్థిర అనుబంధాన్ని వదిలేశాయి. దక్షిణ అమెరికా దేశమైన అర్జెంటీనా 1990లలో తన కరెన్సీ పెసోను డాలర్‌కు 1:1 నిష్పత్తిలో కట్టిపెట్టింది. కానీ తీవ్రమైన ఆర్థిక సంక్షోభం కారణంగా 2002లో ఆ విధానాన్ని రద్దు చేయాల్సి వచ్చింది. అనంతరం అర్జెంటీనా కరెన్సీ భారీగా విలువ కోల్పోయింది. అలాగే కజకిస్తాన్ 2015లో, ఈజిప్ట్ 2016లో తమ కరెన్సీలను మార్కెట్ ఆధారిత విధానానికి మార్చాయి. నైజీరియా కూడా గత కొన్నేళ్లుగా విదేశీ మారక సంక్షోభం నేపథ్యంలో కరెన్సీపై నియంత్రణలను సడలిస్తోంది. అయితే మరోవైపు సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, హాంకాంగ్ వంటి దేశాలు ఇప్పటికీ డాలర్ పెగ్ విధానాన్ని కొనసాగిస్తున్నాయి. ఈ దేశాల వద్ద భారీ విదేశీ మారక నిల్వలు ఉండటం ఇందుకు ప్రధాన కారణం. ఒక దేశం తన కరెన్సీని డాలర్‌కు కట్టిపెట్టడం ఎంత కష్టమో, ఆ బంధాన్ని తెంచుకోవడం కూడా అంతే కీలక నిర్ణయం. బొలీవియా తీసుకున్న తాజా నిర్ణయం ఆ దేశ ఆర్థిక పరిస్థితి ఎంత క్లిష్టంగా మారిందో చెబుతూనే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో డాలర్ ఆధిపత్యం, కరెన్సీ విధానాలపై మరోసారి చర్చకు దారితీసింది. భారత్ డాలర్ పెగ్ విధానాన్ని అనుసరించదు. మన కరెన్సీ రూపాయి 'మేనేజ్డ్ ఫ్లోట్' విధానంలో ఉండటంతో.. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా దాని విలువ మారుతుంటుంది. అయితే రూపాయిలో తీవ్ర ఒడిదొడుకులు రాకుండా అవసరమైనప్పుడు ఆర్‌బీఐ జోక్యం చేసుకుంటుంది.

# చిక్కుల్లో మెట్రో స్వాధీనత



అభివృద్ధిలో అంగలు వేస్తున్న హైదరాబాద్ నగరానికి తలమానికంగా నిలువాల్సిన మెట్రో రైల్ కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన సంక్షోభంలో చిక్కుకుని పట్టాలు తప్పుతున్నది. ఈ అత్యాధునిక రవాణా వ్యవస్థ సీఎం రేవంత్‌రెడ్డి మొదలుపెట్టిన స్వాధీన ప్రహసనంతో అవస్థలు పడుతున్నది. ఒకరకంగా చెప్పాలంటే త్రిశంకుస్వర్గంలో వేలాడుతున్నది. సీఎం దుందుడుకు, దుస్సాహసిక నిర్ణయాలే ఇందుకు తార్కాణం. సర్కార్ వైఖరితో విసిగిపోయిన ఎల్ అండ్ టీ కాడి పడేసేందుకు సిద్ధమైంది. రెండో దశ విస్తరణ మాటేమోగానీ మొదటి దశను నడపడం తన వల్ల కాదంటూ చేతులెత్తేసింది. దాంతో పాలక ప్రభుత్వమే మెట్రోను స్వాధీనం చేసుకుంటుందని రేవంత్ అనాలోచితంగా ప్రకటించడం అందర్నీ విస్మయపరిచింది. ఒకప్పుడు పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ పద్ధతిలో మొదలుపెట్టిన ప్రాజెక్టును ప్రభుత్వం ఉన్నపళంగా చేపట్టాల్సిన అవసరం ఏమిటి? అనేది ప్రశ్న. పైగా స్వాధీనానికి పరిహారంగా రూ.13,538 కోట్లు ఎల్ అండ్ టీకి చెల్లించాలని, అదీ అప్పుచేసి ఇవ్వాలనుకోవడం భావ్యమా? అనేది మరో ప్రశ్న. మెట్రో పరిధిలోని వేల కోట్ల ఆస్తుల పందేరం కోసమే ఈ తతంగానికి తెరతీశారని ఆరోపణ ఉన్నది. ఆశ బారెడు ఉండొచ్చు. అయితే అందుకు తగ్గ ఆచరణ లేకపోతే అసలుకే ఎసరు వస్తుంది. మెట్రో రైల్ విషయంలో అదే జరిగింది. మెట్రోకు పరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం ఒప్పందమైతే చేసుకున్నది. కానీ అందుకు అవసరమైన అప్పును సాధించడంలో దారుణంగా విఫలమైంది. ఆస్తుల మదింపు, లాభనష్టాల బేరీజు లేకుండానే భారత రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) రుణం కోసం దరఖాస్తు చేస్తే అది కాస్తా తిరస్కరణకు గురైంది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వల్లే రుణం ఆగిపోయిందని రుసరుసలాడటం, మీ చేతకానితనం వల్లే రుణం మంజూరు కాలేదని ఆయన ఎదురు దాడికి దిగడం ఓ ప్రహసనం. ఇంత జరిగాక అదే కిషన్‌రెడ్డిని వెంటపెట్టుకుని ఢిల్లీకి వెళ్లి రుణం కోసం సీఎం పైరవీలు చేయడం విడ్డూరం. స్వరాష్ట్ర సాధన నాటికి మెట్రో పనులు మొదలై నత్తనడక నడుస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రోత్సాహంతో పనులు వేగం పుంజుకొని 2017లో మెట్రోరైల్ పట్టాలెక్కింది. మెట్రో విస్తరణకు కేసీఆర్ హయాంలోనే పునాదులు పడ్డాయి. కొవిడ్ కాలంలో సంస్థ ఎదుర్కొన్న నష్టాలను తగ్గించేందుకు గత సర్కార్ రూ.100 కోట్ల సాయం కూడా ప్రకటించింది. మొదటి దశను సజావుగా కొనసాగనిస్తూ, రెండో దశకు సిద్ధం కావాల్సిన తరుణంలో మొత్తమంతా తలకిందులు చేస్తూ సర్కార్ స్వాధీనానికి రేవంత్ ఒంటెత్తు పోకడలతో పరుగులు పెట్టారు. 'అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి' అనేట్టుగా రుణం రాకపోవడంతో బోల్తాపడ్డారు. ఇంతకూ రుణం ఎప్పుడొస్తుందో తెలియదు గానీ ఈలోగా బ్యాంకుకు నెలనెలా వడ్డీ కట్టక తప్పని పరిస్థితి. అదికాస్తా తడిసి మోపెడవుతున్నది. ఈనెల15 నాటికి సర్కార్ రూ.130 కోట్లు మిత్తీ రూపంలో చెల్లించాల్సి వచ్చింది. తనకు చెందాల్సిన భూమిని సర్కార్ వేలం వేసిందని అంటూ కోర్టుకు వెళ్లినందుకు ఎస్బీఐ మీద సీఎం నిర్హేతుకంగా కక్షగట్టారు. సర్కార్ ఖాతాలన్నీ ఉపసంహరించుకుని ప్రతీకారం తీర్చుకోబోతున్నారని వార్తలు వెలువడ్డాయి. ఇప్పుడు అదే బ్యాంకు అనుబంధ సంస్థ అయిన ఎస్బీఐ క్యాప్స్‌కు తాజాగా మదింపు బాధ్యతను అప్పగించాల్సి రావడం వైపరీత్యం. కొత్తగా జరిపే మదింపులో సంస్థ విలువ తగ్గినట్టుగా తేలితే ప్రభుత్వం ఎల్ అండ్ టీతో కుదుర్చుకున్న ఒప్పందం ఏమవుతుంది? ఇదివరకు ఐడీబీఐకి చెల్లించిన కన్సల్టెన్సీ ఫీజు బూడిదలో పోసిన పన్నీరైంది. ఇప్పుడు ఎస్బీఐ క్యాప్స్‌కు మళ్లీ ఫీజు చెల్లించాల్సి వస్తున్నది. అట్టహాసంగా మొదలుపెట్టిన స్వాధీనం కాస్తా ప్రభుత్వ అసమర్థ నిర్వహణ వల్ల చిక్కుల్లో పడి దిక్కులు చూస్తున్నది. ముందుచూపు లేకుండా రుణం కోసం వెళ్లడం కాంగ్రెస్ సర్కార్ అసమర్థ నిర్వహణకు నిలువెత్తు నిదర్శనం. స్వాధీనత పేరిట జరిగిన కుప్పిగంతుల పుణ్యమా అని ఇప్పుడు మెట్రో భవిత ఊగిసలాటలో పడింది. అందుకు రేవంత్ బాధ్యత వహిస్తారా?

# 'ఇరాన్‌ను లేకుండా చేస్తాం'.. 'నరకం చూపిస్తాం'!




పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన కొద్ది రోజులకే.. ఇరు దేశాలు మళ్లీ పరస్పర దాడులకు దిగడంతో పరిస్థితి అత్యంత ఉద్రిక్తంగా మారింది. హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న చమురు ట్యాంకర్‌పై దాడి జరిగిందని ఆరోపిస్తూ అమెరికా వరుసగా రెండో రోజు ఇరాన్‌లోని కీలక సైనిక స్థావరాలపై వైమానిక దాడులు నిర్వహించింది. దీనికి ప్రతిగా అమెరికా గల్ఫ్ ప్రాంతంలోని సైనిక స్థావరాలపై విరుచుకుపడుతోంది. హర్మూజ్ జలసంధి సమీపంలో ప్రయాణిస్తున్న పనామా జెండా కలిగిన కికు (ఖ×ఖఖ) అనే చమురు ట్యాంకర్‌పై ఇరాన్ డ్రోన్‌తో దాడి చేసిందని అమెరికా ఆరోపించింది. సుమారు 20 లక్షల బ్యారెల్ల ముడి చమురును తీసుకెళ్తున్న ఈ నౌక దెబ్బతిన్నప్పటికీ సిబ్బంది సురక్షితంగా ఉన్నట్లు వెల్లడించింది. దీనికి ప్రతిగా అమెరికా సెంట్రల్ కమాండ్ (జజుచీజూవీ) ఇరాన్‌లోని 10 కీలక సైనిక లక్ష్యాలపై దాడులు నిర్వహించింది. నిఘా వ్యవస్థలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు, వైమానిక రక్షణ కేంద్రాలు, డ్రోన్ నిల్వ కేంద్రాలు, సముద్ర మైన్లను మోహరించే సామర్థ్యాలపై లక్ష్యంగా దాడులు చేసినట్లు తెలిపింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని గౌరవించే అవకాశం ఇచ్చినా.. ఇరాన్ మళ్లీ దాడులకు పాల్పడిందని అమెరికా ఆరోపించింది. ఈ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. కాల్పుల విరమణను ఇరాన్ పదేపదే ఉల్లంఘిస్తోందని ఆరోపించిన ఆయన, అవసరమైతే అమెరికా యుద్ధాన్ని పూర్తిస్థాయిలో ముగిస్తుందని హెచ్చరించారు. అలాంటి పరిస్థితి వస్తే.. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ అనే దేశమే ఇక ఉండదు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ట్రంప్ హెచ్చరికలకు ఇరాన్ కూడా అదే స్థాయిలో కౌంటర్ ఇచ్చింది. హర్మూజ్ జలసంధిపై నియంత్రణ పూర్తిగా తమదేనని మరోసారి స్పష్టం చేసిన ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ.. తమ నిబంధనలను ఉల్లంఘించే నౌకలు ఉద్రిక్తతలకు కారణమవుతాయని



హెచ్చరించారు. అదే సమయంలో, గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలు త్వరలోనే నరకాన్ని అనుభవిస్తాయి అని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ నేవీ కమాండర్ హెచ్చరించారు. మరోవైపు పశ్చిమాసియాలో ప్రాంతీయ ఉద్రిక్తతలు మరింత విస్తరించాయి. అమెరికా దాడులకు ప్రతీకారంగా కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు జరిపినట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ప్రకటించింది. కువైట్‌లోని అలీ అల్ సలేం ఎయిర్‌బేస్, బహ్రెయిన్‌లోని అమెరికా ఐదో నౌకాదళ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించింది. అయితే కువైట్ సైన్యం తమ వైమానిక రక్షణ వ్యవస్థలు శత్రు క్షిపణులు, డ్రోన్లను విజయవంతంగా అడ్డుకుంటున్నాయని తెలిపింది. గల్ఫ్ దేశాల్లో సైరన్లు మోగించడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సమీపంలోని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. అయితే తీవ్ర సైనిక ఉద్రిక్తతల మధ్య కూడా దౌత్య ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. స్విట్జర్లాండ్‌లో శాంతి చర్చలపై అవగాహన ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయితే మళ్లీ దాడులతో.. 60 రోజుల వ్యవధిలో శాంతి చర్చలపై ప్రతిష్టంభన నెలకొంది. అయితే.. మధ్యవర్తిత్వం వహిస్తున్న ఖతార్, పాకిస్తాన్‌ల విజ్ఞప్తితో అమెరికా, ఇరాన్ ప్రతినిధులు చర్చలకు ముందుకొచ్చినట్లు సమాచారం అందుతోంది. మంగళవారం లేదంటే ఈ వారంలోనే దోహాలో సమావేశమై హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలు, సముద్ర భద్రత, కాల్పుల విరమణ అమలుపై చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. ఈ చర్చలు సఫలమైతే ప్రాంతంలో యుద్ధ ముప్పు కొంత తగ్గే అవకాశం ఉన్నప్పటికీ.. మరోవైపు ఇరు దేశాల నుంచి వస్తున్న హెచ్చరికలు మధ్యప్రాచ్యాన్ని మరోసారి అగ్నిగుండంలా మార్చే ప్రమాదాన్ని సూచిస్తున్నాయి.

## రాజ్యసభ సభ్యునిగా ఖర్గే ప్రమాణ స్వీకారం



న్యూఢిల్లీ: కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కర్ణాటక నుండి రాజ్యసభకు తిరిగి ఎన్నికైన తర్వాత, సోమవారం నాడు ఎంపీగా ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ తన ఛాంబర్‌లో ఖర్గే చేత ప్రమాణం చేయించారు. చేతిలో రాజ్యాంగ ప్రతిని పట్టుకుని, హిందీ భాషలో ఖర్గే ఈ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మల్లికార్జున ఖర్గే సోషల్ మీడియా వేదికగా మోదీ ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు పంపారు. ప్రజల గొంతుకను, వారి ఆకాంక్షలను పార్లమెంట్‌లో పూర్తి చిత్తశుద్ధితో వినిపిస్తానని ఆయన అన్నారు. ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీస్తూ, జవాబుదారీతనంతో వ్యవహరించేలా ఒత్తిడి తీసుకురావడమే తన ప్రధాన బాధ్యతని ఖర్గే ప్రకటించారు. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా కొనసాగే అవకాశం లభించడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, వయనాడ్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా ప్రత్యేకంగా హాజరై ఖర్గేకు అభినందనలు తెలిపారు. వీరితో పాటు కేంద్ర మంత్రులు జె.పి. నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. ఖర్గేతో పాటు బీజేపీ నేత తరుణ్ చుగ్, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, మణిపూర్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన మరో ఆరుగురు కొత్త సభ్యులు కూడా ఈ రోజు రాజ్యసభ ఎంపీలుగా ప్రమాణం చేశారు.ం

## కరూర్ ఘటన.. విజయ్ కీలక నిర్ణయం



చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కరూర్ తొక్కిసలాట బాధితులను కలిసేందుకు ముఖ్యమంత్రి విజయ్ సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా విజయ్ ఓదార్పు యాత్ర చేపట్టనున్నారు. జూలై రెండో సీఎం విజయ్.. కరూర్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా బాధితులను కలిసి మాట్లాడనున్నారు. కాగా, ఇటీవల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కూడా విజయ్.. కరూర్ ఘటనను గుర్తు చేసుకున్నారు. కాగా, తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి విజయ్ ఇటీవల జరిగిన ప్రసంగంలో కరూర్ తొక్కిసలాట ఘటనను ప్రస్తావించారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇలాంటి విషాదాలు మళ్లీ జరగకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఘటన 2025 సెప్టెంబర్‌లో కరూర్‌లో జరిగిన టీవీకే సభ సందర్భంగా చోటుచేసుకుంది. నాడు సభ కోసం భారీ సంఖ్యలో ప్రజలు ఒక్కసారిగా వేదిక వైపు దూసుకెళ్లడంతో తొక్కిసలాట జరిగి 41 మంది మరణించగా, 80 మందికి పైగా గాయపడ్డారు. విచారణలో సభా నిర్వహణలో లోపాలు, జనసమూహ నియంత్రణలో వైఫల్యాలు ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ కేసు ప్రస్తుతం సీబీఐ దర్యాప్తులో ఉంది. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతుండగా, పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి విజయ్‌ను కూడా సీబీఐ విచారించింది. ఇటీవల అసెంబ్లీలో ఆయన ఈ విషాదాన్ని ప్రస్తావిస్తూ బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు కొనసాగుతాయని చెప్పారు.

## తిరుమలలో టీటీడీ నిర్లక్ష్యం.. భూమన సీరియస్




తిరుపతి: తిరుమలలో టీటీడీ, విజిలెన్స్ నిర్లక్ష్యంపై టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీలో నిర్లక్ష్యానికి చంద్రబాబు బాధ్యత వహించాలన్నారు. స్వామి వారి చిత్రపటాలు చెత్త కుప్పల్లో పడేస్తున్నారు. పవనానంద స్వామి.. మీ సనాతనం ఎలా ఉందో చూడండి అని మండిపడ్డారు. ఇవన్నీ చూసి పాలకులు సిగ్గుపడాలన్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తాజాగా తిరుమలలో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు పాలనలో టీటీడీని పరిరక్షిస్తున్నామంటూ గొప్పలు చెబుతూనే తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అబద్దాలు చెప్పే ముఖ్యమంత్రి పాలనలో అలిపిరి దగ్గర నుంచి కిలోమీటర్ పరిధిలో వెంకటేశ్వర స్వామి స్థలాల్లో పవిత్రంగా ఉండాల్సిన చోట టీటీడీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. కొన్ని వందల వేల స్వామి వారి ఫొటోలు అన్ని కూడా అత్యంత నిర్లక్ష్యంగా చెత్తకుప్పల్లో, మల మూత్రాల మధ్య పడేశారు. టీటీడీ వాళ్లు పడేశారు అని చెప్పడం లేదు.. విజిలెన్స్ వైఫల్యం చూపిస్తున్నాం. గత రెండేళ్ల పాలనలో టీటీడీ ప్రక్షాళన చేస్తున్నామని చెబుతున్నారు. కానీ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. చంద్రబాబుకు ఊడిగం చేసే వారు సిగ్గుతో తలదించుకోవాలి. స్వామి వారి చిత్రపటాలు మల మూత్రాల మధ్య, బీరు బాటిల్స్ మధ్య ఉన్నాయి. వీటిని శుభ్రం చేయాల్సిన బాధ్యత మీకు లేదా?. నిర్లక్ష్యంగా వదిలివేసి టీటీడీ చోద్యం చూస్తోంది. మీ పాలనలో ఎన్ని అపచారాలు జరుగుతున్నాయి అనేది కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నాం. దీనికి ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి. టీటీడీ పాలకులు, అధికారులు సిగ్గుపడాలి. సనాతన ధర్మం సాంప్రదాయం కాపాడతామన్న ఉపముఖ్యమంత్రి పవనానంద స్వామి.. మీ సనాతనం ఎలా ఏడ్చి చచ్చిందో ఓసారి వచ్చి చూడండి. ప్రక్షాళన చేస్తామన్నా పవనానంద స్వామి.. ఇదేనా ప్రక్షాళన, మీ పాలన అంతా అవినీతిమయమే' అంటూ మండిపడ్డారు.

## తిరుమలలో టీటీడీ నిర్లక్ష్యం.. భూమన సీరియస్

తిరుపతి: తిరుమలలో టీటీడీ, విజిలెన్స్ నిర్లక్ష్యంపై టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీలో నిర్లక్ష్యానికి చంద్రబాబు బాధ్యత వహించాలన్నారు. స్వామి వారి చిత్రపటాలు చెత్త కుప్పల్లో పడేస్తున్నారు. పవనానంద స్వామి.. మీ సనాతనం ఎలా ఉందో చూడండి అని మండిపడ్డారు. ఇవన్నీ చూసి పాలకులు సిగ్గుపడాలన్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తాజాగా తిరుమలలో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు పాలనలో టీటీడీని పరిరక్షిస్తున్నామంటూ గొప్పలు చెబుతూనే తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అబద్దాలు చెప్పే ముఖ్యమంత్రి పాలనలో అలిపిరి దగ్గర నుంచి కిలోమీటర్ పరిధిలో వెంకటేశ్వర స్వామి స్థలాల్లో పవిత్రంగా ఉండాల్సిన చోట టీటీడీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. కొన్ని వందల వేల స్వామి వారి ఫొటోలు అన్ని కూడా అత్యంత నిర్లక్ష్యంగా చెత్తకుప్పల్లో, మల మూత్రాల మధ్య పడేశారు. టీటీడీ వాళ్లు పడేశారు అని చెప్పడం లేదు.. విజిలెన్స్ వైఫల్యం చూపిస్తున్నాం. గత రెండేళ్ల పాలనలో టీటీడీ ప్రక్షాళన చేస్తున్నామని చెబుతున్నారు. కానీ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. చంద్రబాబుకు ఊడిగం చేసే వారు సిగ్గుతో తలదించుకోవాలి. స్వామి వారి చిత్రపటాలు మల మూత్రాల మధ్య, బీరు బాటిల్స్ మధ్య ఉన్నాయి. వీటిని శుభ్రం చేయాల్సిన బాధ్యత మీకు లేదా?. నిర్లక్ష్యంగా వదిలివేసి టీటీడీ చోద్యం చూస్తోంది. మీ పాలనలో ఎన్ని అపచారాలు జరుగుతున్నాయి అనేది కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నాం. దీనికి ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి. టీటీడీ పాలకులు, అధికారులు సిగ్గుపడాలి. సనాతన ధర్మం సాంప్రదాయం కాపాడతామన్న ఉపముఖ్యమంత్రి పవనానంద స్వామి.. మీ సనాతనం ఎలా ఏడ్చి చచ్చిందో ఓసారి వచ్చి చూడండి. ప్రక్షాళన చేస్తామన్నా పవనానంద స్వామి.. ఇదేనా ప్రక్షాళన, మీ పాలన అంతా అవినీతిమయమే' అంటూ మండిపడ్డారు. “

# ప్రజా భాగస్వామ్యంతోనే ప్రగతి

## 135వ 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ వ్యాఖ్య



న్యూఢిల్లీ: దేశ భద్రత, స్వావలంబన దిశగా భారత్ సరికొత్త మైలురాళ్లను చేరుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సముద్రాల నుంచి గగనతలం దాకా మన దేశం మరింత సురక్షితంగా, స్వయం సమృద్ధిగా మారుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం 'మన్ కీ బాత్' 135వ ఎపిసోడ్‌లో దేశ ప్రజలను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. రక్షణ రంగంలో విజయాలు, కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు, పర్యావరణ పరిరక్షణ, మూఢనమ్మకాల నిర్మూలన తదితర అంశాలను ప్రస్తావించారు. ప్రధానమంత్రి ఏం చెప్పారంటే..

రక్షణ, విమానయాన రంగాల్లో స్వదేశీ ముద్ర

“కోల్‌కతాలో జరిగిన నావికాదళ కార్యక్రమంలో ఐఎన్ఎస్ దుణగిరి, ఐఎన్ఎస్ సంశోధక్, ఐఎన్ఎస్ అగ్రయ్ యుద్ధనౌకలు భారత నౌకాదళంలో చేరాయి. వీటి డిజైన్ నుంచి తయారీ వరకు అంతా స్వదేశీ పరిజ్ఞానమే. విమానయాన రంగంలోనూ భారత్ మరో ఘనత సాధించింది. మొట్టమొదటి 'మేడ్ ఇన్ ఇండియా'సి--295 సైనిక రవాణా విమానం తొలి ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. ఇలాంటి 40 విమానాలు మన దేశంలోనే తయారవుతున్నాయి” అని అన్నారు.

సామాన్యులకు బీమా భద్రత

“బీమా పథకాలు సామాన్యుల జీవితాలకు భద్రత కల్పిస్తున్నాయి. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా బహదూర్‌పురాకు చెందిన పెత్కర్ కుటుంబం వివాహ వేడుక సందర్భంగా 3,500 మంది గ్రామస్థులకు రూ.లక్ష చొప్పున ప్రమాద బీమా సదుపాయం కల్పించడం హర్షణీయం. అందుకు వారిని అభినందిస్తున్నా. కేంద్ర ప్రభుత్వం సైతం కోట్లాది మందికి బీమా రక్షణ కల్పిస్తోంది. ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన కింద కేవలం రూ.20 వార్షిక ప్రీమియంతో రూ.2 లక్షల ప్రమాద బీమా లభిస్తోంది. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద ఏడాదికి రూ.436 ప్రీమియంతో రూ.2 లక్షల జీవిత బీమా అందుతోంది” అని అన్నారు.

మూఢ నమ్మకాలపై అస్సాం మహిళల పోరు

“మూఢ నమ్మకాలను సైన్స్, తర్కంతో పారదోలవచ్చని అస్సాం మహిళలు నిరూపించారు. పరిసరాలను శుభ్రపర్చి పర్యావరణానికి మేలు చేసే హర్గిలా అనే అరుదైన పక్షిని అపశకునంగా భావించి చెట్లను నరికివేస్తూ వాటిని తరిమేసేవారు. అయితే, జీవ శాస్త్రవేత్త పూర్ణిమా దేవి బర్మన్ చొరవతో అస్సాం మహిళలు 'హర్గిలా ఆర్మీ'గా ఏర్పడి ఆ పక్షులను సంరక్షిస్తున్నారు. హర్గిలా పక్షులు అపశకునం కాదని రుజువు చేస్తున్నారు. ఆ పక్షులు నేడు అస్సాం గ్రామాలకు గొప్ప గుర్తింపుగా మారాయి ” అని అన్నారు.

మేఘాలయా వేర్ల వంతెనలు..

“మేఘాలయాలో దశాబ్దాల పాటు రబ్బరు చెట్ల వేర్లను పరస్పరం అనుసంధానించి సహజసిద్ధంగా నిర్మించిన వేర్ల వంతెనలు నిజంగా అద్భుతం. ఈ వంతెనల సంరక్షణకు 50 ఏళ్లుగా కృషి చేస్తున్న హాలీవార్‌కు ఈ ఏడాది పద్మ పురస్కారం లభించింది. మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లా బియోరాలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి 'ఎకో--బ్రిక్స్'గా మార్చి బహిరంగ ప్రదేశాలను సుందరంగా తీర్చిదిద్దడానికి స్థానిక మహిళలు కృషి చేస్తుండడం ఎంతైనా ప్రశంసనీయం” అని అన్నారు.

వోకల్ ఫర్ లోకల్ స్ఫూర్తిని చాటిచెప్పాలి

“గణేశ్ చతుర్థి ఉత్సవాలకు సంబంధించిన అంశంపై మాట్లాడాలని కోరుతూ చాలామంది నాకు లేఖలు రాశారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను పూజించడం మానుకోవాలి. పర్యావరణాన్ని కాపాడేందుకు దేశీయ మట్టితో చేసిన విగ్రహాలనే పూజించాలి. వోకల్ ఫర్ లోకల్ స్ఫూర్తిని చాటిచెప్పాలి”అని మోదీ పిలుపునిచ్చారు.

నా వినతిని ప్రజలు అర్థం చేసుకున్నారు

నా విజ్ఞప్తిని మన్నించినందుకు దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. పశ్చిమాసియా పరిస్థితుల దృష్ట్యా కొంతకాలం పాటు బంగారం కొనుగోలు చేయొద్దని, విదేశీ విహార యాత్రలు వాయిదా వేసుకోవాలని, చమురును ఆదా చేయడానికి కార్‌పూలింగ్ పద్ధతిని పాటించాలని కోరాను. ప్రజలు నా వినతిని అర్థం చేసుకున్నందుకు సంతోషంగా ఉంది.

# కార్పొరేషన్లు గెలవాలి.. కాంగ్రెస్‌ను దించాలి

### పార్టీ శ్రేణులకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్‌నబిన్ దిశానిర్దేశం

### యువతకు ఉద్యోగ కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ప్రజల ఆకాంక్షలను చిదిమేశాయని ధ్వజం



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్‌ను గద్దె దించడమే ధ్యేయంగా వచ్చే రెండున్నరేళ్లపాటు యావత్‌పార్టీ ముందుకు సాగాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్‌నబిన్ పిలుపునిచ్చారు. అధికార కాంగ్రెస్ అవినీతికి వ్యతిరేకంగా ఎంపీలు మొదలు అన్ని స్థాయిల వారు తమ పరిధులు, క్షేత్రాల్లో పోరాడి, ఎక్కడికక్కడ ప్రజల మద్దతును కూడగట్టాలన్నారు. ఆదివారం రాత్రి బీజేపీ కార్యాలయంలో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో ఆయన సమావేశమయ్యారు. రాబోయే రోజుల్లో జరగబోయే ప్రతీ ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని దిశానిర్దేశం చేశారు. పట్టణ ప్రాంతాల్లో పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించేలా జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్లు, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణలోని ప్రతి గడపకు తీసుకెళ్లి రాష్ట్రాభివృద్ధి, ప్రజల పురోగతి కోసం అందరినీ భాగస్వాములను చేయాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దీనిపై వెంటనే యువమోర్చా ఆధ్వర్యంలో రోడ్డెక్కి విద్యార్థి, యువత మద్దతును కూడగట్టే దిశలో కార్యాచరణను ప్రారంభిస్తుందని ప్రకటించారు.రాష్ట్ర ఏర్పాటుకు బీజేపీ పూర్తిస్థాయిలో సహకరిస్తే..తెలంగాణ ఏర్పడ్డాక గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ ప్రజల ఆకాంక్షలను పూర్తిగా చిదిమేశాయని మండిపడ్డారు. ప్రధానంగా నీటిపారుదల రంగంలో భారీ అవినీతికి తెరతీసి తెలంగాణలోని బీడుబారిన పొలాలకు సాగునీరు చేరకుండా అడ్డుకున్నాయని ధ్వజమెత్తారు. నెల రోజుల్లో వాతావరణం మారాలి: 'తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే ఏకైక లక్ష్యం. నెల రోజుల్లో ఆ వాతావరణం క్రియేట్ చేయాలి. ఎవరో వస్తారు కాదు. మీరు ఒక నేరేటివ్ క్రియేటివ్ చేయాలి. మీరు అది క్రియేట్ చేశాక అప్పుడు హైకమాండ్ నుంచి ఏం చేయాలో అది చేస్తాం. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడానికి పూర్తి స్కోప్ ఉంది. కులపిచ్చి బంద్ చేయండి..మీరు ఇలాగే ఉంటే పార్టీ ముందుకు పోదు. ఇకనైనా మారండి. పార్టీ ఫస్ట్..లీడర్ నెక్టస్. ఎవరు ఏం చేస్తున్నారో నాకు ఐడియా ఉంది. కష్టపడి పని చేయండి. ఐక్యంగా ముందుకు సాగాలి. నేను గతంలో తెలంగాణలో పర్యటించాను. నాకు కొంత ఐడియా ఉంది. ఇవాళ తేదీ గుర్తు పెట్టుకోండి. మళ్లీ అధికారంలోకి వచ్చాక ఇది గుర్తు చేసుకోవాలి' అని నితిన్‌నబిన్ చెప్పారు. ఆదివారం ఆయన పాల్గొన్న మూడు సమావేశాల్లోనూ దశాబ్దాలుగా తెలంగాణతో బీజేపీకున్న అనుబంధం, కార్యకర్తల త్యాగం, బలమైన కేడర్ తదితరాలను ప్రస్తావించారు. మధ్యాహ్నం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకొని, అక్కడి నుంచి ఊట్‌పల్లిలో రంగారెడ్డి రూరల్ జిల్లా కార్యాలయం, మరో 8 జిల్లాల ఆఫీస్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. సాయంత్రం 5 గంటలకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్ల పరిధిలోని పోలింగ్ బూత్‌ల అధ్యక్షులను ఉద్దేశించి ప్రసంగించారు. సోమవారం ఉదయం 10 గంటలకు ఘట్‌కేసర్‌లోని వీబీఐటీ క్యాంపస్‌లో 'స్టూడెంట్స్ అండ్ యూత్ కాన్క్లేవ్'లో యువత, విద్యార్థులతో సమావేశం అవుతారు. అక్కడి నుంచి భువనగిరి మీదుగా వరంగల్‌కు చేరుకుని, మధ్యాహ్నం 2 గంటలకు హనుమకొండలోని అశోక కన్వెన్షన్‌లో గిరిజన, ఆదివాసీ నాయకులతో, సాయంత్రం 4 గంటలకు వరంగల్‌లోని ఆర్ట్స్‌కాలేజీ గ్రౌండ్స్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆపై స్థాయి నాయకులతో భేటీ జరగనుంది. రాత్రికి హైదరాబాద్‌కు చేరుకుంటారు.

# నిరాధార ఆరోపణలతో పరువు ప్రతిష్ఠకు భంగం కలిగించవద్దు: ఏజీఎం దయాకర్ రెడ్డి

### ఇటీవల కొన్ని పత్రికలు, సోషల్ మీడియా వేదికల్లో

, షాద్‌నగర్ : ఇటీవల కొన్ని పత్రికలు, సోషల్ మీడియా వేదికల్లో తనకు సంబంధించిన అంశాలపై ప్రచురితమైన కథనాల్లో వాస్తవాలు ప్రతిబింబించలేదని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఏజీఎం దయాకర్ రెడ్డి తెలిపారు. పూర్తి వివరాలు తెలుసుకోకుండా, తన వివరణ తీసుకోకుండా ఏకపక్షంగా వార్తలు ప్రచురించడం విచారకరమని పేర్కొన్నారు.మైనర్‌లకు రుణాలు మంజూరు చేశారన్నది, బంధువులకు నిబంధనలకు విరుద్ధంగా రుణాలు ఇచ్చారన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. ఒకే ఇంటిపేరు ఉన్నంత మాత్రాన అందరూ బంధువులు కారని, బ్యాంకు నిబంధనల ప్రకారమే అవసరమైన పూచీకత్తులు, భూముల ఆధారంగా రుణాలు మంజూరు అవుతాయని వివరించారు.తాను విధి నిర్వహణలో ఎల్లప్పుడూ పారదర్శకత, నిబంధనలకు కట్టుబడి పనిచేశానని, షాద్‌నగర్, చేగూర్, కొందూరు తదితర శాఖల్లో అన్ని రుణాలు నిబంధనల ప్రకారమే మంజూరు చేశానని తెలిపారు. తనపై ఎలాంటి అవకతవకలు జరిగినట్లు ఇప్పటివరకు అధికారులు నిర్ధారించలేదని, తుది నిర్ణయం వెలువడకముందే ఆరోపణలను నిజాలుగా ప్రచారం చేయడం సరైన విధానం కాదన్నారు.ఏదైనా అంశంపై సందేహాలు ఉంటే సంబంధిత అధికారుల నుంచి, తన నుంచి కూడా వివరణ తీసుకుని వాస్తవాలను నిర్ధారించిన అనంతరం వార్తలు ప్రచురిస్తే ప్రజలకు సరైన సమాచారం చేరుతుందని అభిప్రాయపడ్డారు. నిర్ధారణ కాని ఆరోపణలను ప్రచురించడం వల్ల వ్యక్తుల ప్రతిష్ఠతో పాటు మీడియాపై ప్రజల విశ్వాసం కూడా దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు.ప్రజలకు వాస్తవ సమాచారం అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, నిజానిజాలు పూర్తిగా వెలుగులోకి వచ్చే వరకు సంయమనం పాటించాలని, ఆధారాలతో కూడిన సమాచారానికే ప్రాధాన్యం ఇవ్వాలని దయాకర్ రెడ్డి కోరారు. అలాగే, భవిష్యత్తులోనూ వాస్తవాల ఆధారంగానే తన వివరణను ప్రజల ముందుకు తీసుకువస్తానని తెలిపారు.

DCCB
MAHABUBNAGAR

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed at RADHIKA OFFCE PRINTERS.Near D.No. 14-784, RAJ TOWERS, KAMALANAGAR, ANANTAPUR.A.P.
APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343. CELL:9494741301.